/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి | మంగళవారం • 7-2-2023 • సంపుటి: 7 • సంచిక: 33 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

మాఘమాసం, మంగళవారం, తిథి: విదియ, ఉ.2.19 నుంచి రేపు ఉ.4.28 వరకు, నక్షత్రం: మఖ, సా. 5.45 వరకు తదుపరి పుబ్బ, వర్జ్యం: ఉ.2.35-4.21 వరకు, దుర్ముహూర్తం: మ.12.07-12.52 వరకు, రాహుకాలం: మ.3.20-4.45 వరకు

## మూడో రోజూ అదే తీరు

'అదానీ' అంశంపై చర్చకు విపక్షాల పట్టు

చర్చ లేకుండానే పార్లమెంట్ వాయిదా 2




## భలే మంచి చౌక బేరము

రికార్డు స్థాయిలో దేశంలోకి రష్యా క్రూడాయిల్! 2



# పోల'వరం' అప్పుడే..!

- ప్రాజెక్టు పూర్తయ్యేది 2024 మార్చిలోనే
- కేంద్ర జల శక్తి శాఖ మంత్రి బిశ్వేశ్వర్ తుడు
- పార్లమెంట్‌లో కేంద్రం కీలక ప్రకటన
- 2026 నాటికి పోలవరం విద్యుత్ కేంద్రం
- రాజ్యసభలో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోన్న పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుపై కీలక ప్రకటన చేసింది కేంద్రం. పోలవరం ప్రాజెక్టును మార్చి 2024 కల్లా పూర్తి చేయాలన్నది లక్ష్యంగా ప్రకటించారు కేంద్ర జల శక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు.. దీని కోసం జూన్ 2024 కల్లా డిస్ట్రిబ్యూటరీ నెట్వర్క్ పూర్తి చేయాలన ఆదేశాలు జారీ చేశారు. అయితే, గోదావరి నదికి ఇటీవల వచ్చిన వరదల కారణంగా కొంత ఆలస్యమయ్యే అవకాశం ఉందన్నారు. తెలుగు దేశం పార్టీ ఎంపీ పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చిన బిశ్వేశ్వర్ తుడు.. ఈ మేరకు సమాధానం ఇచ్చారు. కాగా, గతంలో పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి కావడా నికి మరింత సమయం పట్టే అవకాశం ఉందని.. ప్రస్తుతం ఉన్న గడువులోగా పోలవడం పూర్తికావడం కష్టమేనని కేంద్రం ప్రకటించిన విషయం విదితమే. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి వైసీపీ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ అడిగిన ప్రశ్నకు.. డిసెంబర్‌లో సమాధానం ఇచ్చిన కేంద్ర జలశక్తి సహాయ మంత్రి బిశ్వే శ్వర్ టుడు.. ప్రస్తుతం అంచనా వేసిన టైమ్లైన్ల ప్రకారం.. పోలవరం ప్రాజెక్టును 2024 మార్చి నాటికి, ప్రాజెక్ట్ డిస్ట్రిబ్యూటరీ నెట్వర్కును 2024 జూన్ నాటికి పూర్తి చేయడానికి షెడ్యూల్ చేయబడిందని.. కానీ, గోదావరిలో పెద్ద వరదల కారణంగా ప్రతిపాదిత షెడ్యూల్లో కొంత జాప్యం జరిగే అవకాశం ఉందని పేర్కొన్న విషయం విదితమే. అయితే, పోలవరం నిర్మాణం విషయంలోనూ అధికార, ప్రతిపక్షాల మధ్య విమర్శల పర్వం కొనసాగు తోన్న సంగతి తెలిసిందే.. పోలవరం ఆలస్యానికి మీరంటే.. మీరే కారణమంటూ దుమ్మెత్తిపోసుకుం టున్నారు నేతలు.

### 2026 నాటికి పోలవరం హైడ్రో పవర్ ప్రాజెక్టు

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుతో పాటు ఆ ప్రాజెక్టులో భాగంగా నిర్మించనున్న హైడ్రో పవర్ ప్రాజెక్టుపై కూడా కేంద్రం క్లారిటీ వచ్చింది. పోలవరం ప్రాజెక్టులో భాగంగా 5338 కోట్ల వ్యయంతో చేపట్టిన 960 మెగావాట్ల హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం 2026 జనవరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంతో ఏపీ జెన్‌కో ఉందని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. ఇవాళ రాజ్యసభలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన షెకావత్.. ఏపీ జెన్‌కో (ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ ..మిగతా 2లో

# భూకంప విలయం



- తుర్కియే, సిరియాలో తెల్లవారుజామున భారీ భూకంపం
- మరుభూమిగా మారిన పలు నగరాలు
- రిక్టర్ స్కేలుపై 7.8గా నమోదు
- 1600 మందికి పైగా దుర్మరణం
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- వేల సంఖ్యలో ప్రజలకు గాయాలు
- గంటల వ్యవధిలో పలుసార్లు భూప్రకంపనలు
- బిక్కుబిక్కుమంటున్న ప్రజలు
- ముమ్మరంగా సహాయక చర్యలు
- ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి
- సాయం చేసేందుకు ముందుకొస్తున్న ప్రపంచ దేశాలు

అంకారా, ఫిబ్రవరి 6: ప్రకృతి ప్రకోపానికి తుర్కియే, సిరియా దేశాలు అల్లకల్లోలమయ్యాయి. ఈ రెండు దేశాల సరిహద్దుల్లో సోమవారం తెల్లవారుజామున సంభవించిన భారీ భూకంపం పెను విలయం సృష్టించింది. భూకంప తీవ్ర తకు వందలాది భవనాలు నేలమట్టమయ్యాయి. అనేక నగరాలు మరుభూమిని తలపిస్తున్నాయి. భూకంపధాటికి ఇప్పటివరకు రెండు దేశాల్లో 1600 మందికి పైగా దుర్మరణం చెం దగా.. వేల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. తుర్కియే కాల మానం ప్రకారం.. తెల్లవారుజామున 4.17 గంటలకు ఈ భూకంపం సంభవించింది. భూకంప లేఖినిపై దీని ..మిగతా 2లో

## ప్రపంచ భవిష్యత్తును నిర్ణయించేది ఇంధన రంగమే

ప్రధాని నరేంద్ర మోదీ

ఇండియా ఎనర్జీ వీక్ సదస్సు ప్రారంభం



బెంగళూరు, ఫిబ్రవరి 6: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కర్ణాటకలోని బెంగళూరులో జరుగుతున్న ఇండియా ఎనర్జీ వీక్ సదస్సును ప్రారంభించారు. ఇండియా ఎనర్జీ వీక్ 2023 కార్యక్రమంలో.. ఇండియన్ ఆయిల్ అభివృద్ధి చేసిన సోలార్ కుకింగ్ సిస్టమ్ ట్విన్-కుక్‌టాప్ మోడల్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ఈ సందర్భంగా ఆవిష్కరించారు. మూడురోజుల పాటు జరిగే ఇండియా ఎనర్జీ వీక్ 2023 కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 21వ శతాబ్దం లో ప్రపంచ భవిష్యత్తును నిర్ణయించడంలో ఇంధన రంగం ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. కొత్త శక్తి వనరులను అభివృద్ధి చేయడంలో, శక్తి పరివర్తనలో భారతదేశం నేడు బలమైన దేశాలలో ఒకటిగా ఉందని.. అగ్రస్థానానికి తీసుకెళ్లేందు ప్రయత్నాలు చేస్తున్నామంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్ ఏ20 ప్రెసిడెన్సీ క్యాలెండర్లో ఇది మొదటి ప్రధానమైన ఈవెంట్ అంటూ పేర్కొన్నారు. ఇండియా ఎనర్జీ వీక్ కార్యక్ర మంలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ స్వాగతిస్తున్నాన న్నారు. బెంగళూరు సాంకేతికత, ప్రతిభ, ఆవిష్కరణల శక్తితో ..మిగతా 2లో

# ఈ నెల 23న 'రాజధాని'పై విచారణ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: ఏపీ రాజధాని అమరావతిపై దాఖలైన పిటిషన్ల విచారణ అంశం సుప్రీంకోర్టులో ప్రస్తావనకు వచ్చింది. పిటిషన్లను త్వరితగతిన విచారించాలని జస్టిస్ కె.ఎం.జోసెఫ్, జస్టిస్ నాగరత్న ధర్మాసనం వద్ద రాష్ట్ర ప్రభుత్వ తరఫున సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి ప్రస్తావించారు. దీనిపై అమరావతి ప్రాంత రైతులు, ఇతర ప్రతివాదుల తరపు న్యాయవాదులు స్పందిస్తూ ఈ కేసులో తమకు న్యాయస్థానం ఇచ్చిన నోటీసులు జనవరి 27న అందాయని పేర్కొన్నారు. ఆరోజే తాము ఈ విషయాన్ని ప్రస్తావించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ విచారణ జరగనందున తమకు ఇప్పటి నుంచి కనీసం 2 వారాల సమయం ఇస్తే కౌంటర్ దాఖలు చేస్తామని తెలిపారు. రైతుల తరపు న్యాయవాదులకే ఇతర ప్రతివాదుల తరపు న్యాయవాదులు సమర్ధించారు. ఇరుపక్షాలు ప్రస్తావించిన అంశాలపై చర్చించిన అనంతరం ఈ కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి 23కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ కె.ఎం.జోసెఫ్, జస్టిస్ నాగరత్న ధర్మాసనం స్పష్టం చేసింది. ఆలోపు ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలని.. మరోవైపు ప్రభుత్వం కూడా ఆలోపు సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. రాజధానిని నిర్ణయించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గతేడాది మార్చి 3న ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్రం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు తీర్పునకు అనుకూలంగా పలువురు రైతులు సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారు. వాటిపై గతేడాది నవంబరు 28న సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. నాడు కేసు విచారణను జనవరి 31కి వాయిదా వేశారు. కానీ ఆరోజు విచారణకు రాలేదు. ఈ నేపథ్యంలో తదుపరి విచారణ తేదీని (ఫిబ్రవరి 23) సుప్రీంకోర్టు ఖరారు చేసింది.

## ముచ్చటగా మూడోసారి మేయర్ ఎన్నిక విఫలం..!



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: ఢిల్లీ మేయర్ ఎన్నిక వ్యవహారంపై సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. మేయర్‌ను ఎన్నుకునేందుకు మూడోసారి ప్రయత్నించినప్పటికీ అదీ విఫలమయ్యింది. మేయర్ ఎన్నికలో నామినేటెడ్ సభ్యులు ఓటు వేసేందుకు ప్రిసైడింగ్ ఆఫీసర్ సత్యా శర్మ అనుమతి ఇవ్వడంపై ఆమ్ఆద్మీ మరోసారి అభ్యంతరం ..మిగతా 2లో

'స్టీల్ ప్లాంట్' ఉద్యోగులను

## పునర్వ్యవస్థీకరిస్తాం

- ప్రాధాన్యత లేని అంశాల్లో ఔట్‌సోర్సింగ్‌ను ఆశ్రయిస్తాం
- కొత్త నియామకాలపై ఎలాంటి ఆంక్షల్లేవు
- ఎంపీ జీవీఎల్ ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం

2




## ఆశా మాలవ్యకు సీఎం జగన్ అభినందనలు

### రూ. 10 లక్షల నగదు ప్రోత్సాహకం



అమరావతి, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పర్వతారోహకురాలు ఆశా మా లవ్య సోమవారం కలిశారు. ఈ సందర్భంగా సీఎం ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. కొద్ది రోజులుగా సైక్లింగ్ చేస్తూ అనేక రాష్ట్రాలలో పర్యటిస్తున్న ఆశా లక్ష్యం నెరవేరాలని సీఎం జగన్ ఆకాంక్షించారు. రూ.10 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని సీఎం ప్రకటిం చారు. సైకిల్‌పై దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 25,000 కిలో మీటర్లు ప్ర యాణించాలని లక్ష్యంగా పెట్టుకున్నానని చెప్పిన ఆశా.. ఇప్పటివరకు ఏపీ సహా 8 రాష్ట్రాల్లో 8 వేలకు పైగా కిలోమీటర్లు పూర్తయిందని సీఎంకి వివరిం చారు. మధ్యప్రదేశ్‌లోని రాజ్‌ఘర్ జిల్లా నతారామ్ గ్రామానికి చెందిన ఆశా మాలవ్య మహిళా భద్రత, మహిళా సాధికారత అంశాలను విస్తృతంగా సమాజం లోకి తీసుకెళ్ళేందుకు దేశవ్యాప్తంగా ..మిగతా 2లో

## వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తా

మరోసారి ఆలీ ఆసక్తికర వ్యాఖ్యలు



అమరావతి, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): రానున్న అసెంబ్లీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుంది అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. 175కి 175 స్థానాల్లో విజయమే టార్గెట్‌గా పెట్టుకున్నారు.. కొన్ని చోట్ల సిట్టింగ్‌లకు షాక్ తప్పదనే ప్రచారం కూడా సాగుతోంది.. దీంతో.. ఈసారి మాకు అవకాశం వస్తుందని ఎదు రుచూసేవాళ్లు లేకపోలేదు. అయితే, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు సినీ నటుడు ఆలీ. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని రాజమండ్రి ఆర్ట్స్ కాలేజ్ ..మిగతా 2లో

## రైల్వే ప్రాజెక్టులపై కేంద్రం సాకులు చెబుతోంది

- 'నడికుడి-శ్రీకాళహస్తి'లో రాష్ట్ర వాటా తగ్గించాలి
- విభజన హామీలపై పార్లమెంట్‌లో నిలదీస్తాం
- వైసీపీ ఎంపీలు శ్రీకృష్ణదేవరాయలు, గురుమూర్తి

2



## నా వ్యాఖ్యలను వక్రీకరించారు

నర్సులపై చేసిన వ్యాఖ్యలకు బాలయ్య వివరణ



హైదరాబాద్, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): నర్సులను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ రేగిన దుమారంపై సినీ నటుడు, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తాజాగా స్పందించారు. తాను నర్సులను కిం చపరిచారనంటూ కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని, తన మాట ల్ని కావాలనే వక్రీకరించారంటూ ఫేస్‌బుక్ మాధ్యమంగా వివరణ ఇచ్చారు. ''న ర్సులను కించపరిచానంటూ ..మిగతా 2లో

## ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

- వైసీపీలో ఇమడలేకే బయటికొస్తున్నారు
- ఈసారి వైసీపీ అధికారంలోకి రాదు
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది
- మాజీ ఎంపీ చింతామోహన్



అమరావతి, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): ఏపీలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, వైసీపీ హయాంలో ప్రజలు సంతోషంగా లేరని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ వ్యాఖ్యానించారు. బటన్ నొక్కినంత మాత్రాన ముఖ్య మంత్రి జగన్‌ను ..మిగతా 2లో

### మంచిమాట

సంతోషకరమైన జీవితాన్ని పొందాలంటే.. మీ ఆలోచనలను మీ లక్ష్యాలపై కేంద్రీకృతం చేయండి. ఇతరులపై కాదు.

శుభోదయం

మనం



## మూడో రోజూ అదే తీరు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: హిండెన్‌బర్గ్ సంస్థ నివేదిక, అదానీ కంపెనీల షేర్ల భారీ పతనం అంశాలపై చర్చ జరపాల్సిందేనని విపక్షాలు పట్టుబట్టడంతో వరుసగా మూడో రోజు పార్లమెంట్ స్తంభించింది. ప్రతిపక్షాల ఆందోళనలతో ఎలాంటి చర్చ జరగకుండానే మరో రోజుకు వాయిదా పడింది. సోమవారం ఉదయం 11 గంటలకు ఉభయ సభలు ప్రారంభం కాగానే ఈ అంశాలపై చర్చించాలంటూ ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టారు. అందుకోసం వాయిదా తీర్మానాలు ఇవ్వగా.. ఉభయ సభల సభాధ్యక్షులు తిరస్కరించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ జరిపేందుకు విపక్షాలు సహకరించాలని సభాపతులు సూచించారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విపక్షాల ఆందోళనలతో ఎటువంటి చర్చ లేకుండానే లోక్‌సభ, రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడ్డాయి. ఆ తర్వాత ఉభయ సభలు తిరిగి ప్రారంభమైనప్పటికీ.. పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాలేదు. వాయిదా తీర్మానాలపై చర్చ జరపాల్సిందేనని విపక్షాలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. దీంతో వరుసగా మూడో రోజూ పార్లమెంట్‌లో ఎలాంటి కార్యకలాపాలు సాగలేదు. ఆందోళనల నేపథ్యంలో ఉభయ సభలను మంగళవారానికి వాయిదా వేశారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను అదానీ వ్యవహారం కుదిపేస్తోంది. ఫిబ్రవరి 1వ తేదీన ఆర్థిక మంత్రి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత.. 2వ తేదీ నుంచి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ జరపాల్సి ఉంది. అయితే, అదానీ షేర్ల పతనం అంశంపై చర్చ చేపట్టాల్సిందేనని విపక్షాలు డిమాండ్ చేయడంతో గత మూడు రోజులుగా ఉభయ సభలు దద్దరిల్లుతున్నాయి. అదానీ సంస్థ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని, ఖాతాల్లో మోసాలు చేస్తోందంటూ గతవారం అమెరికాకు చెందిన పెట్టుబడుల పరిశోధనా సంస్థ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఇచ్చిన నివేదిక మార్కెట్ వర్గాల్లో తీవ్ర దుమారానికి దారితీసిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది. అయితే, ఈ మొత్తం వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

## భలే మంచి చౌక బేరమూ

బెంగళూరు, ఫిబ్రవరి 6: రష్యా నుంచి మన దేశానికి క్రూడాయిల్ దిగుమతులు అంతకంతకూ పెరుగుతున్నాయి. తక్కువ ధరకే లభిస్తుండడం తో భారత్ భారీ స్థాయిలో ముడి చమురును కొనుగోలు చేస్తోంది. కొన్ని నెలలుగా ఈ పరిస్థితి కొనసాగుతుండగా.. జనవరి నెలలో ఎప్పుడూ లేని స్థాయికి చేరింది. ఒకప్పుడు ఒక శాతం కూడా లేని దిగుమతులు ఇప్పుడు ఏకంగా 28 శాతానికి చేరినట్లు ఎనర్జీ కార్గో ట్రాకకర్ వొర్టెక్సా వెల్లడించింది.ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు ముందు రష్యా నుంచి మన క్రూడాయిల్ దిగుమతులు కేవలం 0.2 శాతం మాత్రమే. ఉక్రెయిన్‌పై దాడి తర్వాత పశ్చిమ దేశాలు ఆ దేశంపై ఆంక్షలు విధించాయి. దీంతో ఆదాయం కోసం ముడి చమురును డిస్కౌంట్ ధరకే ఆ దేశం అందిస్తోంది. దీంతో చైనా, భారత్ ఆ దేశం నుంచి తక్కువ ధరకే క్రూడాయిల్ను దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే జనవరిలో రష్యా ముడి చమురు వాటా 28 శాతానికి చేరింది. డిసెంబర్‌లో ఈ వాటా 26 శాతంగా ఉంది. రష్యా తర్వాత ఇరాక్ (20 శాతం), సౌదీ అరేబియా (17 శాతం), అమెరికా (9 శాతం), యూఏఈ (8 శాతం) అత్యధికంగా మన దేశానికి క్రూడాయిల్‌ను ఎగుమతి చేస్తున్నాయి. దేశీయ అవసరాలు తీర్చుకోవడానికి ప్రపంచంలో ఎక్కడి నుంచైనా ముడి చమురును దిగుమతి చేసుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందని ఇండియా ఎనర్జీ వీక్ కార్యక్రమానికి హాజరైన అధికారులు తెలిపారు. ఇరాన్, వెనుజువెలా మినహాస్తే రష్యా ఆయిల్‌ను దిగుమతి చేసుకునే విషయంలో భారత్‌పై ఎలాంటి ఆంక్షలూ లేవని పేర్కొన్నారు. మరోవైపు రష్యా ఆయిల్‌పై బ్యారెల్‌కు 60 డాలర్ల పరిమితిని జీ7 దేశాలు విధించగా.. భారత్ అంతకంటే తక్కువకే కొనుగోలు చేస్తోందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. రష్యా ఆయిల్‌ను చైనా, భారత్ ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నాయి.

## 'స్టీల్ ప్లాంట్' ఉద్యోగులను పునర్వ్యవస్థీకరిస్తాం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల దీర్ఘకాలిక పదవీ విరమణ సమస్యను పార్లమెంట్లో లేవనెత్తారు భారతీయ జనతా పార్టీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు.. స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల నిబద్ధత, కృషిని కొనియాడుతూనే.. ఉద్యోగుల సమస్యలను పార్లమెంటులో ఉక్కు శాఖ మంత్రిని గట్టిగా నిలదీశారు.. విశాఖ ఉక్కు కర్మాగారంగా పేరొందిన రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ లో ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున పదవీ విరమణ జరుగుతున్న ఉద్యోగుల సమస్య వలన క్షీణిస్తున్న మానవ వనరుల పరిస్థితిని ఎలా ఎదుర్కొవాలని, తద్వారా ఉత్పన్నమయ్యే ఇతర సమస్యలను గురించి ఉక్కు మంత్రిత్వ శాఖను ప్రశ్నించారు జీవీఎల్.. ఇక, దీనిపై కేంద్ర ఉక్కు శాఖ మంత్రి సమాధానమిస్తూ.. పూర్తి స్థాయి కార్యకలాపాల కోసం ఉద్యోగుల పునర్ వ్యవస్థీకరణ చేస్తామని, మిగతా కార్యకలాపాలకు ఔట్ సోర్సింగ్‌ను ఆశ్రయిస్తామని తెలియజేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై ఉక్కు మంత్రిత్వ శాఖకు ప్రశ్నలు సందించిన జీవీఎల్.. ఆర్ఐఎన్ఎల్‌లోని సిబ్బంది పరిస్థితిపై అడిగిన ప్రశ్నలకు కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే సమాధానమిస్తూ, వైజాగ్ స్టీల్ ప్లాంట్లో ప్రస్తుతం 14,880 మంది ఉద్యోగులు ఉన్నారని, గత మూడేళ్లలో 1,987 మంది ఉద్యోగులు పదవీ విరమణ చేశారని, వచ్చే మూడేళ్లలో 1,170 మంది ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు, 2,039 మంది నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు సహా 3,209 మంది ఉద్యోగులు ఆర్ఐఎన్ఎల్ రికార్డుల ప్రకారం పదవీ విరమణ చేయనున్నారని తెలిపారు.. అయితే, పెద్ద ఎత్తున ఉద్యోగుల పదవీ విరమణ కారణంగా ఏర్పడుతున్న సిబ్బంది కొరతను విశాఖ స్టీల్ ప్లాంట్ ఎలా ఎదుర్కొంటుందని జీవీఎల్ ప్రశ్నించగా, అంతగా ప్రాధాన్యత లేని కార్యకలాపాలను ఔట్ సోర్సింగ్ చేయడం ద్వారా, ప్రధాన కార్యకలాపాల్లో సిబ్బందిని పునర్ వ్యవస్థీకరణ ద్వారా మానవ వనరుల అవసరాలను తీర్చుతున్నామని పేర్కొన్నారు. ఉద్యోగుల కొత్త నియామకాల గురించి ఎంపీ జీవీఎల్ ప్రశ్నించగా కొత్త నియామకాలపై ఎలాంటి ఆంక్షలు లేవని, గత మూడేళ్లలో 106 మంది కొత్త ఉద్యోగులను నియమించామని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఆర్ఐఎన్ఎల్ లో పెద్ద ఎత్తున పదవీ విరమణల పరిస్థితిపై ఎంపీ జీవీఎల్ మాట్లాడుతూ, ఆర్ఐఎన్ఎల్ యొక్క ఉద్యోగుల సంఖ్య తగ్గినప్పటికీ మంచి పనితీరు కనబరిచిన ఆర్ఐఎన్ఎల్ ఉద్యోగుల కృషిని ప్రశంసిస్తూ విశాఖ స్టీల్ ప్లాంట్ సిబ్బందికి సంస్థపై కల అభిమానం, వారినిబద్ధత వల్లనే ఆ స్థాయి ఉత్పాదకత సాధ్యమైందని వ్యాఖ్యానించారు.

## అదానీ వెనుక శక్తుల గురించి ప్రజలకు తెలియాలి

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: అదానీ గ్రూప్‌పై పార్లమెంటులో చర్చ జరగాల్సిందేనని డిమాండ్ చేశారు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ. రూ.లక్షల కోట్ల అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ వ్యవహారంలో నిజానిజాలు దేశ ప్రజలకు తెలియాలని అన్నారు. అదానీపై చర్చించేందుకు కేంద్రం నిరాకరిస్తున్న తరుణంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత రెండేళ్లుగా తాను ఈ విషయం గురించి గళమెత్తుతూనే ఉన్నానని రాహుల్ అన్నారు. దేశంలో రూ.లక్షల కోట్ల అవినీతి జరిగిందని, దేశ మౌలిక సదుపాయాలను ఒక వ్యక్తి హైజాక్ చేశారని పరోక్షంగా అదానీని ఉద్దేశించి అన్నారు.'అదానీ గ్రూప్ వెనకాల ఉన్న శక్తుల గురించి ప్రజలకు కచ్చితంగా తెలియాలి. కేంద్రం భయపడుతోంది. అందుకే చర్చకు అంగీకరించడం లేదు. అదానీపై చర్చ జరగకుండా ప్రధాని మోదీ అన్ని ప్రయత్నాలు చేస్తారు' అని రాహుల్ విమర్శించారు. పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టిన మరునాటి నుంచి రాజ్యసభ, లోక్‌సభలో కార్యకలాపాలు సజావుగా సాగడం లేదు. అదానీ గ్రూప్ వ్యవహారంపై విపక్షాలు చర్చకు పట్టుబడుతుండగా.. కేంద్రం మాత్రం ఇందుకు ససేమిరా అంటోంది. దీంతో సోమవారం కూడా ఉభయసభలు ఎలాంటి చర్చా లేకుండానే మంగళవారానికి వాయిదాపడ్డాయి.

# భూకంప విలయం

(మొదటిపేజీ తరువాయి)

తీవ్రత 7.8గా నమోదైనట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. ఆగ్నేయ తుర్కియేలోని గాజియాన్టెప్ ప్రాంతానికి 33 కిలోమీటర్ల దూరంలో 18 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. దీంతో దక్షిణ తుర్కియే, ఉత్తర సిరియాలోని పలు ప్రాంతాల్లో భూకంపం తీవ్ర ప్రభావం చూపించింది. తుర్కియేలోని దియర్బకీర్, సిరియాలోని అలెప్పో, హమా నగరాల్లో వందలాది భవనాలు పేకమేడల్లా కూలిపోయాయి. 7.8 తీవ్రతతో తొలి భూకంపం సంభవించిన తర్వాత గంటల వ్యవధిలో మరో 20 సార్లు శక్తిమంతమైన భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. దీంతో ప్రమాద తీవ్రతగా ఎక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

**భారీగా మరణాలు..** తెల్లవారుజామున ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఈ విలయం చోటుచేసుకోవడంతో మృతుల సంఖ్య భారీగా పెరుగుతోంది. తుర్కియేలో మొత్తం 10 ప్రావిన్సుల్లో భూకంపం విలయం సృష్టించగా.. ఇప్పటివరకు 912 మంది మరణించినట్లు ఆ దేశ అధ్యక్షుడు ఎర్డోగాన్ వెల్లడించారు. 5300 మందికి పైగా గాయపడినట్లు తెలిపారు. భూకంప తీవ్రతకు తుర్కియేలో దాదాపు 3వేల భవనాలు ధ్వంసమయ్యాయి. ఇక సిరియాలోని ప్రభుత్వ నియంత్రణ ఉన్న ప్రాంతాల్లో 326 మంది మరణించినట్లు సిరియా ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. మరో 639 మంది గాయపడినట్లు తెలిపింది. కాగా.. రెబల్స్ అధీనంలో ఉన్న ప్రాంతాల్లో కనీసం 400 మందికి పైగా మరణించినట్లు తెలుస్తోంది. భవనాల శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

మోదీ దిగ్భ్రాంతి..

భూకంప విలయంపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ఆయా దేశాలకు అండగా ఉంటామని తెలిపారు. ఆ దేశాలకు అవసరమైన సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మోదీ.. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. అటు భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కూడా విచారం వ్యక్తం చేశారు.

సాయానికి ముందుకొస్తున్న ప్రపంచ దేశాలు..

తుర్కియే, సిరియా దేశాల్లో ప్రకృతి వైపరీత్యానికి యావత్ ప్రపంచం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఆ దేశాలకు ఆపన్నహస్తం అందించేందుకు ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. భారత్ సహా నెదర్లాండ్స్, గ్రీస్, సెర్బియా, స్వీడన్, ఫ్రాన్స్ తదితర దేశాలు సహాయక సామగ్రి, ఔషధాలు వంటివి పంపిస్తామని హామీ ఇచ్చాయి.

తుర్కియేకు భారత సహాయ బృందాలు

ప్రధాని సూచనల మేరకు తుర్కియేలో తక్షణ సహాయక చర్యల నిర్వహణకు భారత్ ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు వైద్యసిబ్బందిని, ఇతర అవసరమైన సామగ్రిని పంపుతోంది. సహాయక చర్యలపై ప్రధాన మంత్రికి ప్రధాన సెక్రెటరీ డా.పీకే మిశ్ర సోమవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలోనే 100 మంది సిబ్బందితో కూడిన రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, ప్రత్యేకంగా శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్‌లు, అవసరమైన పరికరాలను భూకంప ప్రభావిత ప్రాంతాలకు పంపాలని నిర్ణయించారు. వైద్యబృందాలు, సహాయ సిబ్బందితో పాటు అవసరమైన మందులూ చేరవేయనున్నారు. తుర్కియే ప్రభుత్వం, అంకారాలోని భారత రాయబార కార్యాలయం, ఇస్తాంబుల్‌లోని కాన్సులేట్ జనరల్ కార్యాలయం సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోనున్నారు.

## రైల్వే ప్రాజెక్టులపై కేంద్రం సాకులు చెబుతోంది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: రైల్వే ప్రాజెక్టులపై కేంద్రం సాకులు చెబుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, గురుమూర్తి మండిపడ్డారు. ఏపీ భవన్‌లోని గురజాడ హాలులో వారు మీడియా సమావేశంలో మాట్లాడారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే ప్రాజెక్టులో రాష్ట్ర వాటాను తగ్గించాలని, విభజన హామీలపై పార్లమెంటులో నిలదీస్తామన్నారు.

**గట్టిగా ప్రశ్నిస్తాం: ఎంపీ శ్రీ కృష్ణదేవరాయలు**

రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్ర రాష్ట్రానికి ఇస్తామని ప్రకటించిన హామీలను నెరవేర్చాలని పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో గట్టిగా ప్రశ్నిస్తామని ఎంపీ శ్రీ కృష్ణదేవరాయలు అన్నారు. రైల్వే పరంగా బడ్జెట్లో రాష్ట్రానికి ఈ సారి రూ. 8500 కోట్లు కేటాయించామని గణాంకాల్లో చెబుతున్నా, వాటిని ఏ విధంగా ఖర్చు చేయబోతోందీ రైల్వే శాఖ సవివరంగా చెప్పాలని కోరుతున్నామని తెలిపారు. రాష్ట్రం వైపు నుంచి భూసేకరణకు మేము డబ్బులివ్వడం లేదని రైల్వే సాకులు చెబుతోందన్నారు. అయితే ఇవన్నీ 2014 కుముందు మంజూరయిన వాటి గురించి కేంద్రం చెబుతోంది తప్ప రాష్ట్ర విభజన తర్వాత వచ్చిన మార్పులు, రాష్ట్ర ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకుని మాట్లాడడం లేదన్నారు. తిరిగి చర్చలు జరిపి, రాష్ట్ర వాటా విషయంలో మార్పులు చేయాలని తమ విజ్ఞప్తిగా పేర్కొన్నారు.రానున్న రెండు మూడు రోజుల్లో దీనిపై పార్లమెంటులో గట్టిగానే ప్రశ్నిస్తామన్నారు. జాతీయ రహదారుల విషయంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జాతీయ రహదారిపైకి అరగంటలో చేరుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి జగన్ సూచించారని, దీనికనుగుణంగానే ఎక్కువ జాతీయ రహదారులను మంజూరు చేయించుకోగలిగామని, జగన్ గారి ఆశయసాధన కోసం త్వరితంగా ఈ పనులు పూర్తి చేయిస్తామని స్పష్టం చేశారు.

**రాష్ట్ర వాటా తగ్గించాలి**

నడికుడి-శ్రీకాళహస్తి ప్రాధాన్యమైన రైల్వే లైను. కేంద్ర రాష్ట్రాల మధ్య 2014కు మందు కుదిరిన ఒప్పందాన్నే ఇప్పుడూ కొనసాగించాలనడం సరికాదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అప్పటి ఆర్థిక స్థితి వేరు ...విభజన తర్వాత రాష్ట్ర పరిస్థితి వేరుగా ఉంది. బీహార్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల్లోనే ఇలాంటి ఒప్పందాలను మార్చుకున్న ఉదాహరణలు ఉన్నాయని తెలిపారు. మన రాష్ట్ర వాటా విషయంలో తగ్గించాలన్నది మా విన్నపం. దీనిపై పార్లమెంటు సమావేశాల్లో గట్టిగా పట్టుబడతామని వివరించారు.

మోడల్ బస్టాండుగా తిరుపతి: ఎంపీ డాక్టర్ ఎం. గురుమూర్తి

తిరుపతి తీర్థయాత్రా నగరం కనుక, ఇక్కడి బస్టాండును సమున్నతంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని కేంద్ర మంత్రి గడ్కరీ విజయవాడ వచ్చినప్పుడు, సీఎం జగన్ ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనికనుగుణంగా రూ. 500 కోట్లతో మోడల్ బస్టాండుకు వచ్చే ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని ఎంపీ గురుమూర్తి అన్నారు.అలానే, తిరుపతిలో రోప్‌వే కు సాధ్యాసాధ్యాలపై అధ్యయనానికి ప్రతిపా దించాం. శ్రీకాళహస్తిలోనూ రోప్వేకు ప్రతిపాదనలు తయారు చేశాం. విద్యా పరంగా అభివృద్ధి కోసం.. నైలెట్ సంస్థ ను తిరుపతిలో ఏర్పాటు చేయడానికి నిర్ణయించామని, దీనికి సంబంధించి ఒక బృందం కూడా వచ్చి సర్వే చేసింది. అవసరమైన భవనాలనూ గుర్తించి, కేంద్రానికి ప్రతిపాదనలు చేశామని, దీనికి త్వరలో అనుమతులు రానున్నాయని పేర్కొన్నారు.

**తిరుపతిలో కేంద్ర ఫోరెన్సిక్ విశ్వవిద్యాలయం**

ఢిల్లీ వచ్చిన సందర్భంలో ముఖ్యమంత్రి జగన్- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను కలిసి తిరుపతిలో కేంద్ర ఫోరెన్సిక్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఆ ఫైలు మహిళా భద్రతా విభాగం డైరెక్టరేట్ వద్ద ఉందని, అదీ సాకారమయ్యే అవకాశముందని తెలిపారు.వెంకటగిరి నియోజకవర్గంలో ఎప్పటి నుంచో సైదాపురం మండలంలో రెండు కేంద్రీయ విద్యాలయ భవనాలు శిథిల స్థితిలో ఉన్నాయని , ఇవి నిర్మించి 50 ఏళ్లయిందని చెప్పారు. ఈ పాఠశాలల భవనాల నిర్మాణానికి కేంద్ర మంత్రి భూపేంద్రయాదవ్ స్పష్టమైన హామీ ఇచ్చి, ప్రతిపాదనలు పంపాలని కోరారని చెప్పారు. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా ఉపాధ్యాయుల నియామకాలూ చేపడతామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఎంపీ గురుమూర్తి తెలిపారు.

**జాతీయ ఉత్సవ పోర్టల్‌లో తిరుపతి, శ్రీకాళహస్తి, కాణిపాకం బ్రహ్మోత్సవాలు..**


తిరుమల తిరుపతి దేవస్థానం బ్రహ్మోత్సవాల కేలండర్ను జాతీయ ఉత్సవ పోర్టల్లో కాని, జాతీయ పర్యాటక కేలండర్లో కాని చూపడం లేదన్నారు. తమ విజ్ఞప్తి మేరకు మొన్ననే ఉత్సవ పోర్టల్లో చేర్చారని ఎంపీ గురుమూర్తి చెప్పారు. శ్రీకాళహస్తి, కాణిపాకం బ్రహ్మోత్సవాల వివరాలనూ ఉత్సవ పోర్టల్లో చూపాలని కోరామని, వాటినీ ఆ పోర్టల్లో చూపుతారని ఆశిస్తున్నామన్నారు.తిరుపతిలో ప్లానిటోరియం ఏర్పాటుకు కేంద్రాన్ని కోరామని, రూ. 13 కోట్లతో ప్లానిటోరియం ఏర్పాటు చేస్తామని కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం వచ్చిందని చెప్పారు. దీనికీ బదులిస్తున్నామన్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఆహార ప్రయోగశాల ఏర్పాటుకు రూ. 10 కోట్లు మంజూరయిందని ఎంపీ గురుమూర్తి చెప్పారు. మహిళా విశ్వవిద్యాలయంలో మరో ప్రాజెక్టు కోసం రూ.2 కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు.

**ఏంటి లోకేశా ఇదీ?.. నరాలు కట్ అయిపోతున్నాయ్..!**

తిరుపతి స్విమ్స్‌లో కేన్సర్ పరికరాల కొనుగోలు కోసం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సామాజిక బాధ్యత పథకం (సీఎస్ఆర్) కింద అవసరమైన పరికరాల కోసం రూ. 22 కోట్లు కేటాయించిందని, ఒప్పందం కూడా కుదుర్చుకున్నామని చెప్పారు. రహదారుల పరంగా చూస్తే రూ. 7వేల కోట్లతో జాతీయ రహదారి పనులు పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. రూ.560 కోట్లతో క్రిబ్కో యూనిట్ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని చెప్పారు.

శ్రీకాళహస్తి-నడికుడికి మరిన్ని కేటాయింపులపై అడుగుతాం శ్రీకాళహస్తి-నడికుడి రైల్వే పనులకు రూ. 220 కోట్లు మాత్రమే మంజూరు చేశారన్న అసంతృప్తి ఉందని, దీన్ని వ్యతిరేకిస్తున్నామని, ఎక్కువ నిధుల మంజూరు కోసం ఒత్తిడి చేస్తామని తెలిపారు. కృష్ణపట్నం ప్రాంతంలో కార్గో టెర్మినల్ అనుమతులు తుది దశలో ఉన్నాయని, దీనికీ త్వరగా అనుమతులు ఇస్తే అక్కడ రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని ఆశిస్తున్నామని చెప్పారు. ఈ పనులన్నింటి విషయంలో సీఎం జగన్ తమను పరుగులు పెట్టిస్తూ, అభివృద్ధి సాధనకు తమను ఎంతగానో ప్రోత్సహిస్తున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని తెలిపారు.

## తుర్కియే భూకంపంపై ముందే హెచ్చరించిన పరిశోధకుడు..!



అంకారా: భారీ భూకంపంతో తుర్కియే, సిరియాల్లో కనీవినీ ఎరుగని ప్రాణ, ఆస్తి నష్టం చోటుచేసుకుంది. అయితే, ఇంతటి విపత్తును ముందే అంచనా వేయలేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కానీ.. దక్షిణ మధ్య తుర్కియే, జొర్డాన్, సిరియా, లెబనాన్‌లలో భారీ భూకంపం సంభవించవచ్చని మూడు రోజుల ముందే నిపుణులు హెచ్చరించినట్లు తాజాగా ఓ విషయం వెలుగులోకి వచ్చింది. భూకంపాల తీవ్రతను అధ్యయనం చేసే సోలార్ సిస్టమ్ జియోమెట్రీ సర్వే సంస్థకు చెందిన పరిశోధకుడు ఫ్రాంక్ హూగర్బీట్స్.. తాజా విపత్తును ముందే అంచనా వేశారు. 'త్వరలోనే దక్షిణ మధ్య తుర్కియే, జొర్డాన్, సిరియా, లెబనాన్ ప్రాంతాల్లో 7.5 తీవ్రతతో భూకంపం సంభవించే అవకాశం ఉంది' అని ఫిబ్రవరి 3నే ఓ ట్వీట్ చేశారు. ఈ క్రమంలోనే తాజాగా ఆయన అంచనాలు నిజమయ్యాయి. ఫిబ్రవరి 6న తెల్లవారుజామున మొదలైన భూకంప ప్రకంపనలు విలయాన్ని సృష్టించాయి. తాజాగా దీనిపై స్పందించిన ఫ్రాంక్ హూగర్బీట్స్.. ఈ సంఘటన తనను ఎంతో కలచివేసిందన్నారు. త్వరలోనే భూకంపం వస్తున్నట్లు ముందుగానే చెప్పానని.. అది 115 ఏళ్ల క్రితం వచ్చిన మాదిరిగానే ఉంటుందని అన్నారు. గ్రహ సంబంధిత సంక్లిష్ట రేఖాగణితం ఆధారంగా వీటిని ముందుగానే అంచనా వేశామన్నారు. స్థానికంగా ఇప్పటివరకు సంభవించిన దాంట్లో ఇదే అత్యంత తీవ్రమైనదని.. మరిన్ని ప్రకంపనలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈయన చెప్పినట్లుగానే గంటల వ్యవధిలో మరోసారి ప్రకంపనలు వచ్చాయి.

## ఉద్యోగాల కోసం వెంపర్లాడొద్దు

### నిరుద్యోగ సమస్యకు కారణమదే

### అన్ని రకాల వృత్తులను గౌరవించాలి

### యువతకు ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సూచన

ముంబయి, ఫిబ్రవరి 6: దేశంలో నిరుద్యోగ సమస్యపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. అన్ని రకాల వృత్తులను గౌరవించలేకపోవడమే నిరుద్యోగానికి కారణమని చెప్పారు. అన్ని రకాల వృత్తులను, పనులను గౌరవించాలన్నారు. ఉద్యోగాల కోసం వెంపర్లాడొద్దని యువతకు సూచించారు. ఆదివారం ఇక్కడ జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.''పని ఎలాంటిదైనా దాన్ని ముందు గౌరవించాలి. పనిని గౌరవించ లేకపోవడమే సమాజంలో నిరుద్యోగం పెరగడానికి ప్రధాన కారణం. మేధస్సుతో చేసేదైనా, శారీరక శ్రమతో చేసే కష్టమైనా దాన్ని ముందు గౌరవించాలి. చాలా మంది ఉద్యోగాల కోసం ఆరాటపడుతున్నారు. ప్రభుత్వ రంగం కేవలం 10 శాతం మాత్రమే ఉద్యోగాలు కల్పించగలదు. ఇతర ఉద్యోగాలు మరో 20 శాతం ఉంటాయి. ప్రపంచంలో ఏ సమాజమూ 30 శాతానికి మించి ఉద్యోగాలను కల్పించలేదు'' అని భాగవత్ వ్యాఖ్యానించారు.పొట్ట కూటి కోసం కష్టపడి పనిచేసే పనిచేసేవారికి సమాజం పట్ల బాధ్యత ఉంటుందని భాగవత్ అన్నారు. కొందరు పండితులు శాస్త్రాలు వాటికి ఆధారంగా చెప్పటం కూడా అబద్ధమేనన్నారు. అది పూర్తిగా తప్పని వ్యాఖ్యానించారు. దేశం విశ్వ గురువు కావడానికి సానుకూల వాతావరణం ఉందని పేర్కొన్నారు. అందుకు కావాల్సిన నైపుణ్యాలకు దేశంలో కొదవలేదని భాగవత్ అన్నారు.

**మరి 2 కోట్ల ఉద్యోగాల మాటేంటి: సిబల్**

ఉద్యోగాల కోసం పరుగులు తీయొద్దంటూ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలపై రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ స్పందించారు. మరి ప్రధాని మోదీ ఇచ్చిన 2 కోట్ల ఉద్యోగాల మాటేంటని ప్రశ్నించారు. ''ప్రభుత్వ ఉద్యోగాల కోసం పరితపించొద్దని సూచించారు సరే.. మరి ప్రైవేటు ఉద్యోగాలైనా ఏవి భగవత్ జీ'' అంటూ ప్రశ్నించారు.

## పోల'వరం' అప్పుడే..!

(మొదటిపేజీ తరువాయి)

కార్పొరేషన్) ఆధ్వర్యంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులు జరుగుతున్నట్లు తెలిపారు.. ఏపీజెన్‌కో ఇచ్చిన సమాచారం ప్రకారం ప్రాజెక్టు పవర్ హౌస్ పునాది నిర్మాణం కోసం తవ్వకాల పనులు ఇప్పటికే పూర్తయ్యాయని.. ఈ ప్రాజెక్ట్ పూర్తిగా ఏపీ ప్రభుత్వ సొంత నిధులతోనే అమలు చేస్తారని.. కేంద్ర ప్రభుత్వం అందుకు నిధులేమీ కేటాయించడం లేదని వెల్లడించారు షెకావత్.

## ప్రపంచ భవిష్యత్తును నిర్ణయించేది ఇంధన రంగమే

(మొదటిపేజీ తరువాయి)

నిండిన నగరం అంటూ మోదీ కొనియాడారు. నిరంతరం యువ శక్తిని ఉపయోగించుకుంటూ ఉండాలంటూ సూచించారు. బాహ్య పరిస్థితులు ఏమైనప్పటికీ, అంతర్గత దృఢత్వం కారణంగా భారతదేశం అన్ని సవాళ్లను అధిగమిస్తుందని ప్రధాని మోడీ తెలిపారు. దాని వెనుక అనేక అంశాలు ఉన్నాయన్నారు. స్థిరమైన, నిర్ణయాత్మక ప్రభుత్వం, స్థిరమైన సంస్కరణలు.. అట్టడుగు స్థాయిలో సామాజిక-ఆర్థిక సాధికారత అనే మూడు అంశాల గురించి వివరించారు. ఇటీవల, ఐఈఊ 2023 వృద్ధి అంచనాను విడుదల చేసిందని.. భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని పేర్కొందని తెలిపారు. మహమ్మారి, యుద్ధం ప్రభావం ఉన్నప్పటికీ భారతదేశం 2022లో ప్రపంచ ప్రకాశవంతమైన దేశంగా నిలిచిపోయిందని తెలిపారు.

## ముచ్చటగా మూడోసారి మేయర్ ఎన్నిక విఫలం..!

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తం చేస్తూ నిరసన వ్యక్తం చేసింది. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో మేయర్, డిప్యూటీ మేయర్, స్టాండింగ్ కమిటీ సభ్యులను ఎన్నుకోకుండానే సభ మరోసారి వాయిదా పడింది. దీంతో ఆప్ సభ్యుల తీరును వ్యతిరేకిస్తూ బీజేపీ కౌన్సిలర్లు సభ నుంచి వెళ్లిపోగా.. ఆప్ కౌన్సిలర్లు మాత్రం అక్కడే కూర్చొని నిరసన తెలియజేశారు. గత డిసెంబర్‌లో జరిగిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆప్ విజయం సాధించింది. మొత్తం 250 వార్డుల్లో మెజార్టీ మార్క్(126)ను దాటి.. 134 స్థానాలను కైవసం చేసుకుంది. మేయర్ ఎన్నిక మెజారిటీ ప్రకారం ఆ పదవి ఆప్‌కే దక్కే అవకాశాలు ఉంటాయి. కానీ, లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా నియమించిన 10 మంది నామినేటెడ్ కౌన్సిలర్స్ చేత ప్రిసైడింగ్ ఆఫీసర్ ప్రమాణ స్వీకారం చేయించడం వివాదానికి కారణమయ్యింది. మేయర్ ఎన్నికలో నామినేటెడ్ సభ్యులు ఓటు వేయడానికి అనుమతి లేదంటూ ఆప్ వ్యతిరేకిస్తోంది. ఈ వ్యవహారంపై సుప్రీం కోర్టును ఆప్ ఆశ్రయించింది.

## ఆశా మాలవ్యకు సీఎం జగన్ అభినందనలు

(మొదటిపేజీ తరువాయి)

ఒంటరిగా సైకిల్యాత్ర చేస్తున్నారు. సీఎంను కలిసిన అనంతరం ఆశా మాలవ్య మీడియాతో మాట్లాడుతూ, స్కూల్స్, కాలేజీల్లో అమ్మాయిల కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన వైఎస్ జగన్లాంటి ముఖ్యమంత్రి దేశానికే ఆదర్శమన్నారు. ''ప్రస్తుతం నేను 25వేల కిలోమీటర్ల సంపూర్ణ భారత యాత్ర చేస్తున్నాను. నవంబర్ 1న భోపాల్లో నా సైకిల్ యాత్ర ప్రారంభించి నేడు విజయవాడ చేరుకున్నాను. మొత్తం 28రాష్ట్రాల్లో నా యాత్ర నిర్వహించాలనేది టార్గెట్ ఇప్పటికే 7రాష్ట్రాల్లో నా సైకిల్ యాత్ర పూర్తయింది'' అని ఆమె పేర్కొన్నారు.భారత దేశం మహిళలకు అంత సురక్షితమైన దేశం కాదని విదేశాల్లో తప్పుడు అభిప్రాయం ఉంది. మహిళలకు భారతదేశంలో పూర్తి భద్రత ఉందని నేను ప్రపంచానికి చాటి చెప్పాలనుకుంటున్నాను. నేను ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిగారిని కలిశాను. సీఎంని కలవడం ఎంతో ఉద్వేగంగా, గర్వంగా ఉంది. దేశం అభివృద్ధితో పాటు మహిళల భద్రతలాంటి విషయాలపై ముఖ్యమంత్రి అభిప్రాయాలు ఎంతో గొప్పగా ఉన్నాయి'' అని ఆశా మాలవ్య అన్నారు. ''మహిళల భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్నో కార్యక్రమాలను చేపట్టింది. ఏపీలో మహిళల భద్రత కోసం దిశా యాప్ ప్రవేశపెట్టారు. నేను దిశా యాప్ డౌన్లోడ్ చేసుకుని దానిని చెక్ చేశాను. దిశా యాప్ ఎంతో గొప్పగా పనిచేస్తోంది. ఏపీలో మహిళలు మాత్రమే కాదు అందరూ సురక్షితంగా ఉన్నారు. నా ఆశయం కోసం ముఖ్యమంత్రి నాకు 10లక్షల రూపాయలు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది. నేను తిరుపతి వద్ద రాష్ట్రంలోకి ప్రవేశించాను. అక్కడి నుంచి నాకు ప్రత్యేక రక్షణ అందించారు'' అని ఆశా మాలవ్య చెప్పారు.

## వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తా

(మొదటిపేజీ తరువాయి)

గ్రౌండ్స్‌లో ఆర్పీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు ఆలీ.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడు రాష్ట్రాల నుండి టీమ్స్‌ను తీసుకువచ్చి రాజమండ్రిలో ఆర్పీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. రాజమండ్రి ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్‌లో కొన్ని వందల సినిమాలు షూటింగ్ జరిగాయని గుర్తుచేశారు. ఇక, ఇదే సమయంలో రాజకీయాల గురించి మాట్లాడుతూ.. మా నాయకుడు ఎక్కడ నుంచి ఆదేశిస్తే అక్కడ నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు.. ఎక్కడ పోటీ చేస్తాం అనే దానిపై పుకార్లు అనేవి సాధారణంగా జరుగుతూ ఉంటాయని వ్యాఖ్యానించారు ఆలీ.

## నా వ్యాఖ్యలను వక్రీకరించారు

(మొదటిపేజీ తరువాయి)

కొందరు చేస్తున్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. నా మాటలను కావాలనే వక్రీకరించారు. రోగులకు సేవలందించే సోదరీమణులంటే నాకెంతో గౌరవం. బసవతారకం కేన్సర్ ఆస్పత్రిలో నర్సుల సేవలను ప్రత్యక్షంగా చూశాను. రాత్రింబవళ్లు రోగులకు సపర్యలు చేసి ప్రాణాలు నిలిపే నర్సులకు ఎన్నిసార్లు కృతజ్ఞతలు చెప్పినా తక్కువే. కరోనా వేళ ప్రపంచవ్యాప్తంగా తమ ప్రాణాలను పణంగా పెట్టి.. ఎంతోమంది నర్సులు పగలనక, రాత్రనక నిద్రాహారాలు మానేసి కరోనా రోగులకు సేవలు అందించారు. అటువంటి నర్సులను మనం మెచ్చుకొని తీరాలి. నిజంగా నా మాటలు మీ మనోభావాలు దెబ్బతీస్తే పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నాను'' అంటూ బాలయ్య వివరించారు.

## ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. తిరుపతిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ దగ్గర నిరసన కార్యక్రమాన్ని ఈ కేంద్ర మాజీ మంత్రి చేపట్టారు. పార్టీలో ఇమడలేక బయటకు వస్తున్నారు.. వైసీపీలో ఇమడలేక ఎమ్మెల్యేలు బయటకు వస్తున్నారని, తిరిగి ఆ పార్టీ అధికారంలోకి రాదని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ, టీడీపీకి చెరో 25 సీట్లు వస్తాయన్నారు. రాజధానిపై ముఖ్యమంత్రి రోజుకోరకంగా మాట్లాడుతున్నారని, ప్రజలు ఆయన్ను విశ్వసించడంలేదని, జగన్ హయాంలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏపీలో తిరిగి అధికారంలోకి రాబోతోందని జోస్యం చెప్పారు. అదానీ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ అదానీకి రూ.30వేల కోట్ల రుణాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాజకీయ పలుకుబడితో కట్టబెట్టిందని, దేశంలో 24వేల బ్రాంచ్ లు ఉన్న ఎస్ బీఐ దివాలా తీస్తోందన్నారు. ఎస్ బీఐని అదానీ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా మార్చాలని సెటైర్ వేశారు. అదానీనీ వెంటనే అరెస్ట్ చేయాలని, ఎల్ఐసీని కూడా అదానీ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ గా మార్చాలన్నారు. ఇంటర్మీడియట్ చదివిన అదానీకి ఎటువంటి ష్యూరిటీలు లేకుండా 30వేల కోట్ల రుణం ఇచ్చారని, దీనిపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## జి ఎస్ ఎస్ సంస్థ వారు బోర్ల సహాయం..




మైలవరం, ఫిబ్రవరి 06 ( మనం న్యూస్ ): జి ఎస్ ఎస్ సంస్థ వారు స్థానిక చర్చి లకు వచ్చే ప్రజలకు దాహం తీర్చేందుకు త్రాగు నీరు సరఫరా చేయాలని ఆలోచించి, తెలంగాణ రాష్ట్రము నుండి ఖమ్మం. జిల్లాకు చెందిన జిఎస్యేస్ సంస్థ వారు ఆంధ్రా రాష్ట్రము లో ఎన్టీఆర్ జిల్లా కు చెందిన మైలవరం మండలం నందు వెల్వడం గ్రామంలో ఇమ్మానుయెల్ వృద్ధ ఆశ్రమం, వెల్వడం ఆర్సియమ్ చర్చి, పాత నాగులూరు గ్రామాలల్లో ఎల్ ఏ ఎఫ్ చర్చి లందు త్రాగునీరు నిమిత్తం బోరవెల్స్ ఏర్పాటు చేసారు. ఖమ్మం నుండి వచ్చిన రెవ : ఏరేనెస్ట్ పాల్, జాన్, రెవ. : ఎస్ మనషె, రెవ. : ఎన్ బాబురావు, వెల్వడం గ్రామ సర్పంచ్ ప్రత్తిపాటి ధర్మరాజు, సందీపాము నాగేశ్వరరావు, ప్రత్తిపాటి శ్రీను మరియు చర్చి పెద్దలు ( విశ్వాసులు ) ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## వసంత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మధుబాబు పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పిర్యాదు...




మైలవరం, ఫిబ్రవరి 06 ( మనం న్యూస్ ): శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నల్లమోతు మధుబాబు అనే వ్యక్తిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మైలవరం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మైలవరం పోలీసు స్టేషన్ హౌస్ అధికారి పి.రాంబాబు కి ఫిర్యాదు చేశారు.ఇటీవల ఇబ్రహీం పట్నంకు చెందిన నల్లమోతు మధుబాబు అనే వ్యక్తి స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదుకి సంబంధం లేని విషయంలో ఆయన వ్యక్తిగత పరువు ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేశాడని వైకాపానాయకులు పేర్కొన్నారు. నల్లమోతు మధుబాబు వైఖరి పట్ల ఎమ్మెల్యే కృష్ణప్రసాదు అభిమానులమైన తాము తీవ్ర మనోవేదనకు గురయ్యామన్నారు. సభ్యసమాజం తలదించుకునేలా మధుబాబు ప్రవర్తన ఉందన్నారు. అతనిపై చట్టప్రకారం చర్యలతో పాటు వైకాపా నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. అతని ఆటవిక చర్యలు పార్టీకి తీవ్రంగా నష్టం కలిగిస్తాయన్నారు. పార్టీ అధిష్టానం తక్షణమే స్పందించాలని స్థానిక వైకాపా నేతలు డిమాండ్ చేశారు.

## ముమ్మరంగా రభీ సీజన్ వరి నాట్లు పంట పొలాల్లో బిజీ బిజీగా ఉన్న గిరిజన రైతులు



డుంబ్రిగుడ, ఫిబ్రవరి 6, మనం న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గిరిజన ప్రాంతంలో గిరి రైతులు ఈ రబీ సీజన్లో వరి పంట ముమ్మరంగా నాట్లు వేస్తూ బిజీ బిజీగా ఉన్నారు. ఈ గ్రామంలో చూసిన గిరి రైతులు పంట పొలాల్లోనే ఉంటున్నారు. గత ఖరీఫ్ సీజన్ వరి పంట మూండుస్ తుఫాన్ కారణంగా వరి పంటతో పాటు వేరే పంటలు కూడా దెబ్బతిన్నాయి. దీంతో గిరిజన రైతులు ఈ రభి సీజన్లో అయినా వరి పంట దిగుబడి బాగా వచ్చే అవకాశం ఉంటుందని గమనించి వరి నాట్లు వేస్తున్నారు. ఏది ఏమైనా పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలు పడకుండా ఉంటే బాగుంటుందని గిరి రైతులు కోరుతున్నారు.

## 10 న శ్రీ కనకదుర్గమ్మ నూతన ఆలయ, విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

పాలకొల్లు, ఫిబ్రవరి 6, మనం ప్రతినిధి: పాలకొల్లు మండలం భగ్గేశ్వరం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం, నూతన విగ్రహాల ప్రతిష్ట ఈనెల 10వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తేదీ ఉ. 8:48 నిమిషాలకు నూతన ఆలయ, విగ్రహాల ప్రతిష్టలు జరుగు తాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల నిమిత్తం ఎనిమిదో తేదీ నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పంచాయితీ సెక్రటరీలతో సమావేశం ఏర్పాటు చేసిన ఎంపిడిఓ



గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 6(మనంన్యూస్): మండలంలోని అన్ని పంచాయితీల సెక్రటరీలకు సోమవారం మండల పరషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఉమా మహశ్వరరావు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా ఎస్ డి జి సర్వే, వేసవిలో మంచి నీటి కోసం ముందస్తు ప్రణాళిక,పారిశుధ్యం, వెర్మీ కంపోస్ట్ ప్రొడకట్స్ మరియు జగనన్న చేయూత వంటి అంశాలపై ఈ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈ ఓ అర్ డీ పాపారావు తో పాటు సెక్రటరీలు పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత టైలరింగ్, బ్యూటిషియన్ కోర్సులు ప్రారంభం..

మైలవరం, డిసెంబర్ 6 (మనం న్యూస్): కుడుముల ప్రద్మజ చారిటబుల్ ట్రస్ట్. వెల్వడం. ఛైర్మన్ కుడుముల వెంకట నారాయణ రెడ్డి బి ఇ (యుయస్ఎ ) వారి పూర్తి సహకారం, ముఖ్య అతిధులుగాపాల్గొన్న మైలవరం ఏసీపీ మారగాని రమేష్ మరియు మదర్ థెరీసా ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు ప్రొపెసర్ పద్మ పిహెచ్చడి ( యుయస్ఎ ) మరియు ఎస్ ఐ రాంబాబు , పద్మజ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి గోపాలరావు ,మోస్ట్ ట్రస్ట్ జాయింట్ సెక్రటరీ వసుకుమార్ ,పెద్దలు మిక్కిలి సాంబశివరావు ,కోటేశ్వరరావు ,ట్రైనర్స్ క్రిష్ణకుమారి, షహేదా పాల్గొన్నారు. ఛైర్మన్ కుడుముల వెంకట నారాయణ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపిన కోయ సుధ,మైల వరం మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం లో అధ్యక్షురాలు కోయసుధ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మహిళలకు ఉచిత టైలరింగ్, బ్యూటిషియన్, కోర్సులు ప్రారంభించారు.ఈ కార్యక్రమం ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎసిపి, ఏం రమేష్ ట్రస్ట్ అధ్యక్షురాలు శ్రీపద్మ ఎన్ఆర్ఐ రిబ్బన్ కటింగ్ చేసి ఉచితటైలరింగ్ ,బ్యూటిషి యన్ కోర్సులను ప్రారంభించారు. ఈ సందర్భ ంగా




వారు మాట్లాడుతూ మహిళలు ఉపాది పొందడానికి చక్కటి అవకాశమని, మహిళలు స్వయంగా ఆర్థిక అభివృద్ధి పొందాలని అన్నారు. పద్మజ ఛారిటబుల్ ట్రస్ట్ వారు సహాయ సహకారాలు అందించడం అభినందనీయంఅని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.పద్మ మాట్లాడుతూ , కుడుముల పద్మజ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కుడుముల వెంకట నారాయణ రెడ్డి (యుఏస్ఎ) మహిళా ఉపాది కి అడిగిన వెంటనే ఆర్థికంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు సంతోషంగాఉందని, మహిళలకు ఆధునిక పద్దతిలో 45రోజుల పాటు 80మందికి ఉచితంగా ఈ శిక్షణ ఇవ్వడం మహిళలకు చాలా ఉపయోగం అని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తమ వంతుగా ఎప్పుడూ సహకరిస్తామని ఆమె అన్నారు. ఈ సందర్భంగా వెంకట నారాయణ రెడ్డి కి కోయ సుధ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు దారా మాధవి,భవాని, ఉమామహేశ్వరి, భార్గవి, భారతి, జ్యోతి అధిక సంఖ్యలో మహిళల లు పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వాలి..

### జగనన్న ఇండ్లకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలి: సీపీఐ డిమాండ్

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 6, మనం న్యూస్: టిట్కో ఇండ్లను లబ్ధిదారులకు తక్షణం ఇవ్వాలని అలానే జగనన్న ఇండ్లకు 5 లక్షల రూపాయలు చొప్పున లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలో 3300 మందికి ఇళ్ల స్థలాలు లబ్ధిదారులుగా గుర్తించి టిట్కో ఇళ్లను నిర్మించడం జరిగిందని లబ్ధిదారుల నుండి 500 నుంచి లక్ష రూపాయల వరకు మున్సిపాలిటీ వారికి నాలుగు దపాలుగా డీడీల ద్వారా డబ్బు చెల్లించారని ఐదు సంవత్సరాలు పైబడుతున్న లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించలేదని అన్నారు. ప్రభుత్వం మాత్రం ఇళ్లను ఇస్తామంటూ ప్రకటనలకే పరిమితమైందని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం తక్షణం టిట్ కో ఇ ళ్ళను మౌలిక సదుపాయాలు అంతర్గత రోడ్లు వీధిదీపాలు డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేసి లబ్ధిదారులకు నివాసయోగ్యంగా మార్చి అందించాలన్నారు. స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వవిప్ సామినేని



ఉదయభాను చొరవ చూపించుఇళ్ళను వెంటనే లబ్ధిదారులకు ఇప్పించాలని ఆయన కోరారు. జగనన్న ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న లక్ష 80 వేల రూపాయలు నిర్మాణనికి ఏమాత్రం సరిపోవని కేరళ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి నాలుగు లక్షల 80 వేల రూపాయలు ఇస్తుందని జగనన్న ఇళ్ల నిర్మాణాలకు ఐదు లక్షల రూపాయలు చొప్పున ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జగ్గయ్యపేట పట్టణ సమితి కార్యదర్శి జోనె బోయిన శ్రీనివాసరావు నియోజకవర్గం సహాయ కార్యదర్శి అంబాజీ శివాజీ నేతలు ఫేక్ అసదుల్లా భోగ్యం నాగులు, ఫేక్ ముజీబ్ మెటికల శ్రీనివాసరావు నందిగామ మండల కార్యదర్శి మన్నే హనుమంతరావు ఏఐటీయూసీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠం శివప్రసాద్ ఉపాధ్యక్షులు కర్ల జోజివేముల శ్రీను కోశాధికారి వీర్ల శ్రీనివాసరావు చిల్లకల్లు అధ్యక్షులు వావిలాయాదగిరి కార్పెంటర్ యూనియన్ కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

## అక్కల శ్రీధర్ ఆధ్వర్యంలో కుండలేశ్వరంలో అన్న సమారాధన కార్యక్రమం



కాట్రేనికోన, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): అన్ని దానాల కంటే అన్నదానం గొప్ప కార్యక్రమమని కాట్రేనికొన జెడ్పీటీసీ నేల కిషోర్ కుమార్ అన్నారు.సోమవారం దక్షిణ కాశీగా పేరు పొందిన కుండలేశ్వరం క్షేత్రంలో శ్రీ పార్వతి కుండలేశ్వరం స్వామి వారి ఆలయం వద్ద.రుక్మిణి సత్యభామ వేణు గోపాల స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు ఆలయ ప్రధాన అర్చకులు కాళ్లకురి కామేశ్వర రావు,పెద్దింటి అప్పల అచారులు అదర్వంలో పూజా కార్యక్రమాలను చేశారు ఎంపీటీసీ అక్కల శ్రీధర్,డాక్టర్ పావని దంపతులచే అన్న సమారాధన నిర్వహించారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని ఎంపీటీసీ శ్రీధర్ సూచించారు. డాక్టరు పావని మాట్లాడుతు సనాతన ధర్మాన్ని, మానవత విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. యువకులు మంచి మార్గంలో నడవాలని సూచించారు ఈ పూజ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ ఆర్ సీపీ వాణిజ్యం విభాగం ప్రధాన కార్యదర్శి నడింపల్లి సూర్యనారాయణరాజు,(సూరిబాబు) వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు నల్లా నరసింహ మూర్తి,(సూరిబాబు) సర్పంచ్లుగంటివెంకట సుధాకర్, దొమ్మేటి పల్లవి వెంకటరావు,నాయకులు సంసాని నాగేశ్వర రావు, ర్యాలి వీరబాబు,,వడ్డి శ్యామ్ ప్రసాద్, రంబాల దొరబాబు, బొమ్మిడి శ్రీనివాస్ రావు, సంగాని మునీంద్రా, మట్టా ఉదయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన



రెడ్డిగూడెం, జనవరి 6,( మనం న్యూస్): మండల కేంద్రంలో వ్యవసాయ కార్యాలయం దగ్గర ప్రకృతి వ్యవసాయ (ఏపీ సి ఎన్ ఎఫ్) సిబ్బంది ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ప్రదర్శించడం జరిగింది. మండలంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించినటువంటి ఉత్పత్తులను మండల కేంద్రంలో స్టాల్ ఏర్పాటు చేసి విక్రయించడం జరిగిందని మాస్టర్ ట్రైనర్ సిహెచ్ రాణి తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు నేరుగా తమ ఉత్పత్తులను వినియోగదారులకు చేరవేయుటకు ఈ స్టాల్లు ఉపయోగపడతాయని రైతు సలహా మండలి చైర్మన్ బత్తుల వెంకటేశ్వర రెడ్డి (పెదబాబు ) అన్నారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ప్రజలు తినడం తినడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని ఇటువంటి స్టాల్లను రైతులు ఏర్పాటు చేసుకొని తమ పంటను అమ్ముకోవాలని మండల తహసీల్దార్ పాలు ఎంపీడీవో శంకర్రావు కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి ఆర్ సురేష్ గంగాధర్ మండల క్లస్టర్ రిసోర్స్ పర్సన్ శ్రీనివాసరావు పిఆర్పి ఏసమ్మ ఐ సి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ లబ్ధిదారులకు రూ. 5 లక్షలు కేటాయించాలి..

### మైలవరం సీపీఐ డిమాండ్



మైలవరం, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి జగనన్న కాలనీలు నిర్మిస్తూ 1,80,000 రూపాయలు ఇచ్చి ఇల్లు నిర్మించుకోమనడం చాలా దారుణమని సిపి ఐ పార్టీ మైలవరం నియోజకవర్గ కార్యదర్శి బుడ్డి రమేష్ మైలవరం తాసిల్దార్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రసంగించారు, ఆంధ్రప్రదేశ్ సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి పిలుపుమేరకు మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద జగనన్న ఇండ్ల కాలనీ లబ్ధిదారుల తరుపు 1,80,000 నుండి 5 లక్షల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ శ్రీహరి కి కార్యాలయంలో అర్జీ ఇవ్వటం జరిగింది. పేద ప్రజలు 150000 ఈ కార్యక్రమంలో మైలవరం మండల ఇన్చార్జి సిపిఐ కార్యదర్శి బుద్ధవరపు వెంకట్రావు , మహిళా సమైక్య నాయకులు కే రత్నకుమారి, బి కుమారి, ఈ కృష్ణకుమారి, ఎం లక్ష్మి ఏ ఐ టి యు సి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు , కే సీతయ్య , బి జీవన్, జె రాజు ,కే సురేష్, డి శంకర్, కే నాగరాజు, రాంబాబు, ఈ నరసారావు, తదితరులు పాల్గొన్నారు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో తాగునీరు మురుగునీటిపారుదల విద్యుత్ సౌకర్యము రోడ్లు చెత్త తరలింపు తదితరమౌలిక సౌకర్యాలు కల్పించాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది.

పునాదులకే పరిమితమైన కోర్రాయి – కొల్లాపుట్ రహదారి బ్రిడ్జి:

## ఎంపీ, ఎమ్మెల్యేలు బ్రిడ్జి నిర్మాణలపై చొరవ చూపాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ విభాగం చైర్మన్ శాంత కుమారి



డుంబ్రిగుడ, ఫిబ్రవరి 6, మనం న్యూస్: డుంబ్రిగుడ మండలం కోర్రాయి – కొల్లాపుట్కు పంచాయతీలకు సంబంధిం చిన జాముగుడ ఆంధ్ర ఒరిస్సా ప్రధాన రహదారి బ్రిడ్జి నిర్మాణ పనులు పునాదులకే పరిమితమైందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ విభాగం చైర్మన్ శాంత కుమారి అన్నారు. ఆ గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకురాగా కాంగ్రెస్ పార్టీ ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాచి పెంట శాంతకుమారి సోమవారం బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు స్థానిక ఎంపి, ఎమ్మెల్యేలు చొరవ చూపి ఈ బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు చట్టారి సాయిబాబా, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోతురాజు, డుంబ్రిగుడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తేడాబారికి భీమారావు, అరకులోయ మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గొల్లూరి పద్మ, కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ పి చిన్న స్వామి, శెట్టి భగత్ రాం, జంపరంగి వెంకట్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలు సత్వర పరిష్కారం చేయాలి: కలెక్టర్ ప్రశాంతి

భీమవరం: ఫిబ్రవరి 6, మనం బ్యూరో: స్పందన అర్జీదారుల సమస్యల పరిష్కారంలో అధికారులు బాసటగా నిలవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు.సోమవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అర్జీదారుల నుండి విజ్ఞాపన స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా చదివి కాలయాపన లేకుండా పరిష్కారం చేయాలన్నారు. పూర్తి పరిష్కారం చూపినప్పుడే అర్జీదారుని మన్ననలను పొందగలుగుతామన్నారు. ఒకే సమస్యపై పలుసార్లు స్పందనకు రావడం ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడదు అన్నారు. అర్జీదారుని స్థానంలో మనం ఉంటే ఏ విధంగా సమస్యకు పరిష్కారం కోరుకుంటామో అదేవిధంగా వారు కూడా కోరుకుంటారనేది ఆలోచన చేయాలి అన్నారు. ఈరోజు నిర్వహించిన స్పందన కార్యక్రమం ద్వారా 172 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈరోజు స్పందన ద్వారా అందజేసిన అర్జీలలో కొన్ని ఇలా వున్నాయి. ఆకివీడు మండలం ఐ.భీమవరంకు చెందిన గొట్టుముక్కల వెంకట రామరాజు అర్జీని సమర్పిస్తూ వేరే వారి పేరున ఎక్కువ భూమిని చూపిస్తున్నారని, నా దస్తావేజులు వారిదేస్తావేజులు పరిశీలించి చేపల చెరువు భూమిని ముటేషన్ చేయవలసిందిగా కోరడం జరిగింది. వీరవాసరం మండలం బాలేపల్లి గ్రామకాపురస్తులు సందీప్ జయరాజు దరఖాస్తు అందజేస్తూ ఎర్రం శెట్టి సుబ్బారాయుడు, శ్రీనివాసరావులు ఆక్వా అనుమతులు లేకుండానే అక్రమంగా అనుమతులు పొంది ఆక్వా సాగు చేస్తున్నారని ఆరోపించారు. పాలకొల్లు మండలం గోరగన మూడి నివాసి శ్రీమతి వీరవల్లి దుర్గ భవాని అర్జీని సమర్పిస్తూ పట్టాలు మంజూరు చేశారు కానీ, నేటి వరకు స్థలం చూపించలేదని, స్థలం చూపించి ఇంటి నిర్మాణానికి సహాయం చేయవలసిందిగా కోరడం జరిగింది ఏబీవీపీ నగర సహాయ కార్యదర్శి కె.దిన్ను చందు ఇతర కార్యవర్గ సభ్యులతో కలిసి దరఖాస్తు సమర్పిస్తూ ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు మాల్ ప్రాక్టీస్కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ప్రాక్టికల్స్ పేరున కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు.భీమవరం నివాసి టి.ఈ. ప్రశాంత్ అర్జీని సమర్పిస్తూ ఏలూరు నుండి భీమవరం, నరసాపురం వెళ్లడానికి చివరి సర్వీసు రాత్రి 7:30 గంటల వరకే ఉంటుందని, ఏలూరులో పనులు పూర్తయిన పిదప భీమవరం, నరసాపురం రావడానికి ఇబ్బంది అవుతుందని, ఏలూరు నుండి రాత్రి 8:30 వరకు చివరి సర్వీసును పొడిగించాలని కోరారు.స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జె.వి మురళి, డిఆర్ఓ కె.కృష్ణవేణి, జిల్లా జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ ఆఫీసర్ కే.సి.హెచ్ అప్పారావు, డి.ఎస్.పి బి. శ్రీకాంత్, డిపిఓ ఎం.నాగ లత, వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమావేశం



గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 6(మనంన్యూస్): జి కే వీధి మండల పరషత్తు కార్యాలయంలో సోమవారం ఈ ఓ అర్ డీ పాపారావు తో కలిసి ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ లేబర్ మోబిలైజేషన్, జాబ్ కార్డు ల కోసం సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఓ మరియు మిగతా ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా రంగనాథుని కళ్యాణం



జగ్గయ్యపేట, ఫిబ్రవరి 6 మనం న్యూస్ : ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని రంగనాయక స్వామి వారి ఆలయంలో మాఘ పౌర్ణాన్ని పురస్కరించుకొని వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. తొలుత సాంప్రదాయ బద్ధంగా ఎదుర్కొల ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించిన కళ్యాణ మండపంలో పరాంకుశం వాసుదేవా చార్యులు యాగ్నిక నిర్వహణలో వేదమంత్రోచ్చారణల మధ్య స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణమా చార్యులు ఆధ్వర్యంలో అర్చక బృందం కళ్యాణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయకోశాధికారిశ్రీరామ్ రాజగోపాల్ మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు శ్రీరామ్ బదరీ నారాయణ కనకదుర్గ ప్రసాద్ చేగు బదరి నారాయణ శ్రీరామ్ దొరబాబు శ్రీరామ్ వివేకానంద్ తదితర ప్రముఖులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ వారు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

## మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్



జగ్గయ్యపేట, ఫిబ్రవరి 6 మనం న్యూస్: ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం అన్నవరం గ్రామంలో న్యూ హోప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ లాంచనంగా ప్రారంభించారు. ఎంపీపీ పాఠశాలలో ఏర్పాటుచేసిన మెగాకంటి దంత మరియు జనరల్ వైద్య శిబిరంలో అమెరికన్ డాక్టర్స్ శంకర నేత్రాలయం గుంటూరు మరియు మమత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఖమ్మం వారి సహకారంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ న్యూ హోప్ సంస్థ గత 20 సంవత్సరాలుగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తుందని ఆయన అభినందించారు. సంస్థ వ్యవస్థాపకులు రెవరెండ్ పి ప్రభుదాస్ మరెన్నో సేవల నిర్వహించాలని అన్నారు. ఈ వైద్య శిబిరంలో అత్యాధునిక పరికరాలతో కంటి దంత వైద్య పరీక్షలు నిర్వహించ పట్ల ఆయన అభినందనలు తెలిపారు. నిర్వాహకులు రెవరెండ్ ప్రభుదాస్ గ్రామ ప్రముఖులు డోగుపర్తి విష్ణు వడ్డేంపూడి సీతారాములు ఎలమందల కవి గోళ్ళ సైదులు, రుంజ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్**

**- స్పందనకు 112 అర్జీలు**



తిరుపతిటౌన్, ఫిబ్రవరి 06, మనం న్యూస్ : స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణీత కాల వ్యవధి లోపల ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం తిరుపతి జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్పందన కార్యక్రమశీలో జాయింట్ కలెక్టర్ డి. కె బాలాజీ, డి ఆర్ ఓ శ్రీనివాసరావు, ఎస్ డి సి లు కోదండ రామిరెడ్డి, భాస్కర్ నాయుడు లతో కలసి జిల్లా కలెక్టర్ జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీ దారుల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం : 112 అర్జీలు రాగా ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 76, ఉపాధి కి సంబంధించి 1, జిల్లా పౌర సరఫరాల శాఖ కు సంబంధించి 3,ఏ.డి సర్వే కు సంబంధించి 1,పోలీస్ శాఖ కు సంబంధించి 8, మునిసిపల్ కమిషనర్ కు సంబంధించి 2, పంచాయతీ రాజ్ కు సంబంధించి 8, పి.డి డ్వామా కు సంబంధించి 3, హౌసింగ్ కు సంబంధించి 3, పంచాయతీ రాజ్ ఎస్.ఈ కు సంబంధించి 1, ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ కు సంబంధించి 4, డి. టి.డబ్ల్యు. ఓ కు సంబంధించి 1 రావడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, జిల్లా అధికారులు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలు గైకొని పరిష్కరించాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లి ఖిల్లాకు సంబంధించిన పురావస్తు భూములు అన్యాక్రాంతం



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 06 (మనం న్యూస్) : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొండపల్లి ఖిల్లా కు సంబంధించిన పురావస్తు భూములను కొందరు ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు కు స్పందన కార్యక్రమం ఫిర్యాదు చేశారు జనతా సొసైటీ సభ్యులు. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి సుమారుగా 52 ఎకరాలు ఆక్రమించి వై వి రావు ఎస్టేట్ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని స్పందనలో పేర్కొన్నారు.అంతే కాకుండా పురాతన చరిత్ర గల పురావస్తు కట్టను తవ్వి ప్రహరీ గోడ నిర్మించడం, సత్రాలు, పురాతన హిందూ దేవాలయాల గోడలను కూల్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం అత్యంత దారుణమని, గజం సుమారు 50 వేలకు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు.ఈ విషయం సంబంధించి ఎన్నో మార్లు పలువురు ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోకపోవటం విచారకరమన్నారు.ఈ భూములలో అటవీ శాఖకు సంబంధించిన విలువైన భూములు కూడా ఉన్నాయని కావున జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి అక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఫిర్యాదుకు సంబంధించిన నకలు పత్రాన్ని గవర్నర్ కు, రాష్ట్ర ముఖ్యమంత్రి కి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి, అడవి శాఖ అధికారులకు పంపినట్లు తెలిపారు.

## నదుల అనుసంధానం.. 8 లింకులపై డీపీఆర్‌లు పూర్తి

**రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు**

విజయవాడ, ఫిబ్రవరి 6: మనం బ్యూరో: దేశంలో నదుల అనుసంధానం ప్రక్రియలో భాగంగా గుర్తించిన మొత్తం 30 లింకులలో 8 లింకు ప్రాజెక్టుకు సంబంధించి సవివర ప్రాజెక్ట్ నివేదికలు పూర్తయ్యాయని జల శక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు తెలిపారు. రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ మరో 24 లింకు ప్రాజెక్టుకు సంబంధించి ఫీజిబిలిటీ (సాధ్యాసాధ్యాల) నివేదికలు కూడా పూర్తయినట్లు చెప్పారు. ప్రభుత్వ నేషనల్ పర్స్పెక్టివ్ ప్లాన్ కింద నదుల అనుసంధానం కోసం జాతీయ జలాభివృద్ధి సంస్థ (ఎన్డబ్ల్యూడీఏ) దేశవ్యాప్తంగా 30 లింకులను గుర్తించింది. ఈ లింకులన్నింటికీ ప్రీ ఫీజిబిలిటీ నివేదికలు పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. నదుల అనుసంధాన ప్రాజెక్ట్ అమలు కోసం కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించాల్సి ఉంటుందని ఈ నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదని మంత్రి చెప్పారు. నదుల అనుసంధానం ప్రాజెక్ట్ అమలు దశలో మాత్రమే ప్రాజెక్ట్ నిర్మాణం వ్యయం, నిధుల సమీకరణ వంటి తదితర అంశాలు చర్చకు వస్తాయని పేర్కొన్నారు.2026 నాటికి పోలవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పోలవరం ప్రాజెక్టులో భాగంగా 5338 కోట్ల వ్యయంతో చేపట్టిన 960 మెగావాట్ల హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం 2026 జనవరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఏపీజెన్కో తెలిపిందని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ వెల్లడించారు. రాజ్యసభలో వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఏపీజెన్కో (ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్) ఆధ్వర్యంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ పనులు జరుగుతున్నట్లు వివరించారు. ఏపీజెన్కో ఇచ్చిన సమాచారం ప్రకారం ప్రాజెక్టు పవర్ హౌస్ పునాది నిర్మాణం కోసం తవ్వకాల పనులు ఇప్పటికే పూర్తయ్యాయని అన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సొంత నిధులతోనే అమలు చేస్తోందని కేంద్ర ప్రభుత్వం అందుకు నిధులేమీ కేటాయించడం లేదని మంత్రి తెలిపారు.

## నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన మురళి



రామకుప్పం, ఫిబ్రవరి 6, మనం న్యూస్ : రామకుప్పం మండల నూతన తహసీల్దార్ గా సోమవారం మురళి బాధ్యతలు స్వీకరించారు గతంలో రామకుప్పం మండల తహసీల్దారుగా దేవరాజన్ 2022 ఏప్రిల్ వరకు పూర్తిబాధ్యతలతో పనిచేసి చిత్తూరు కలెక్టర్ కార్యాలయానికి బదిలీలు అయ్యారు అప్పటి నుండి కుప్పం తహసీల్దార్ సురేష్ బాబు రామకుప్పం మండల అదనపు బాధ్యతలతో పనిచేశారు ఇటీవల సురేష్ బాబు పెనుమురు మండలానికి బదిలీకావడంతో గంగవరం మండలంలో చేస్తున్న మురళి బదిలీపై వచ్చి సోమవారం రామకుప్పం మండల తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మండలంలో ప్రతి సోమవారం జరిగే స్పందన వినతులుపై ద్రుష్టి సారించి పరిష్కస్థామన్నారు అలాగే మండలంలో జరుగుతున్న రీసర్వేని వేగవంతం చేయుటకు చర్యలు చెపడతామన్నారు

## నందిగామలో అర్ధాంతరంగా ముగిసిన గ్రామసభ



ఎటపాక, ఫిబ్రవరి6, మనం న్యూస్:ఎటపాక మ ండలం పరిధిలోని నందిగామ గ్రామ సెక్రటరీ ఆధ్వర్యంలో సోమవారం నాడు గ్రామ సభ నిర్వహించడం జరిగింది.గ్రామస్తులు తమ తమ సమస్యలు సెక్రటరీకి వ్యక్తపరచారు, ఈ సమస్యలన్నిటికీ సెక్రటరీ దగ్గర సమాధానం లేక సంబంధిత అధికారులు ఎవరు రాలేదని దాటివేశారు. గ్రామస్తుల సమస్యలకు సమా ధానం చెప్పకపోగా వాలంటీర్లను ఇంటిపన్ను కట్టించకపోతే ఏవరైతే కట్టలేదో వాళ్ళను కోర్టుకి వేస్తానని చెప్పడం జరిగింది .ఇదిలా ఉండగా గ్రామస్తులు పులుసు సూర్యం, వెంకన్న మరియు బుయ్యన పుల్లయ్య పలువురు మాట్లాడుతూ గోదావరి వరద సమయంలో గ్రామంలో లేని వాళ్ళకి వరద నష్ట పరిహారం వచ్చిందని, పక్కా ఇల్లు, ప్రహరీ గోడలు ఉన్న పెద్ద రైతులకు వరద నష్ట పరిహారం వచ్చిందని కానీ గ్రామాలలో కూలిపని చేసేవారికి మాత్రం కొంత మొత్తంలోనే పరిహారం అందిందని గ్రామంలో ఒక్క బోరింగు కూడా పనిచేయడం లేదు, దారి మధ్యలో త్రవ్వి తువర్లు వేయకు ండా వదిలేయడం వలన ఎన్నో ద్విచక్ర వాహ నాలుప్రమాదాల బారిన పడుతున్నాయి, విద్యుత్ మోటార్లు, రైతుమోటార్లు కాలిపోడం లేదు కానీ గ్రామ పంచాయితీ మోటర్లు ఎందుకు మారమ్మత్తుల బారిన పడుతున్నాయని మరియు మరియు గ్రామంలో మురికి నీటి కాలువ సమస్య ఎక్కువగా ఉందని చెప్పడం జరిగింది.

తరువాత నందిగామ గ్రామ ఉపసర్పంచ్ పులుసు బాలకృష్ణ మాట్లాడుతూ గ్రామ సభకు నాకు తెలియపరచలేదని మరియు గ్రామంలో జల జీవన్ మిషన్ పనులు 6 నెలలు ఎక్కడ పనులు అక్కడే ఉన్నాయ పంపుల కనెక్షన్లు ఇప్పటివరకు ఇవ్వలేదని ఎప్పుడు ఇస్తారని అధికారులను ప్రశ్నించగా మేము వారం రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. గ్రామంలో రైతుల పంటపొలాలకు తెగుళ్ళు వచ్చి ఇంత ఇబ్బంది పడుతున్నా ఏ అగ్రికల్చర్ అధికారి కూడా వచ్చి చూడలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ గ్రామసభకు నందిగామ సచివాలయ సిబ్బంది,గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్ మరియు కొంతమంది

## చిరుధాన్యాల సాగుపై మహిళా రైతులకు శిక్షణ

శాంతిపురం, ఫిబ్రవరి 06, మనం న్యూస్: మండలంలోని గుంజార్లపల్లి పంచాయతీ రైతు భరోసా కేంద్రం నందు మహిళా రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ జి గోపాల్ మాట్లాడుతూ భారతదేశ జి-20 సమ్మిట్ ఆధారంగా ప్రపంచ సభ్యుల 20 దేశాలు పాల్గొన్న కారణంగా మహిళ రైతులను ప్రోత్సహిస్తే చిరుధాన్యాలు వినియోగం సాగు అభివృద్ధి వారి తోడ్పడు ఎక్కువ ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయంలో సుస్థిర వ్యవసాయ కి మహిళా తోత్పడు ఎనలేనిదని వారి కృషి లేనిదే వ్యవసాయ రంగం ముందుకు సాఫీగా సాగదని తెలిపారు. ముఖ్యంగా చిరుధాన్యాలు వాటిని విరివిగా కుటుంబ పోషణలో కీలకంగాను రైతులు సంఘటిత సాగు ప్రోత్సహించి రాష్ట్ర దేశ అభివృద్ధిలో మహిళ కీలకమని తెలిపారు. విత్తనం నాటేటప్పుడు నుంచి పంట మార్పిడి కలువు ఎరువుల వాడకం నీటి వనరుల ఉపయోగం మానవా ఆరోగ్యం లో చిరుధాన్యాలు ఎంతో తోడ్పడుతాయని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అప్పోజి మాట్లాడుతూ గౌరవ కలెక్టర్ జిల్లా వ్యవసాయ సూచనలు జి 20 సదస్సు ప్రాధాన్యత సస్యరక్షణ సిరిధాన్యాల సాగులో మెలకువలు మహిళా రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి కే ఇన్చార్జ్ గోపీనాథ్ నర్సింహులు మహిళా రైతులు పాల్గొన్నారు.




## అంజలి మహేంద్ర ఎంబీబీఎస్ పరీక్షలో ఉత్తీర్ణత

అగలి, ఫిబ్రవరి 6, మనం న్యూస్: చైనాలో జలీన్ మెడికల్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ వైద్య విద్యాభ్యాసం చేసిన తర్వాత నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ దేశీయంగా నిర్వహించే పారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ పరీక్షలో శ్రీ సత్య సాయి జిల్లా అగలి మండలం అగలి గ్రామానికి చెందిన అనిత, మహేంద్రకు చెందిన కూతురు అంజలి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం వారిది. తమ కూతురు తమలా కష్టపడకూడదని నిర్ణయించుకున్నారు ఆ తల్లిదండ్రులు.అంజలి ని మంచిగా చదివించి ఉన్నత స్థాయిలో చూడాలని కలలు కన్నారు. తల్లిదండ్రుల లాగే అంజలి అనుకుంది. బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలనుకుంది. అంజలి కర్ణాటకలోని సిరా పట్టణంలో ఎల్కేజీ నుండి ఇంటర్ వరకు ప్రెసిడెన్సీ కాలేజీలో విద్యాభ్యాసం పూర్తి చేసింది. కాలేజీలోనూ టాపరే. ఎక్కడికి వెళ్ళినా చదవడం ఒక్కటే ఆమెకు అలవాటు. అలా ఇంటర్ మంచి మార్కులతో పూర్తి చేసుకుని చైనాకు వెళ్లి అక్కడ ఎంబీబీఎస్ చదివి గ్రామీణ ప్రాంతాల్లో పదిమందికి వైద్య సేవలు చేయాలనుకుంది. అందుకు తగ్గట్లుగా ఎంబీబీఎస్ కు జలిన్ మెడికల్ యూనివర్సిటీలో ఆమె జాయిన్ అయింది. తను కూడా డాక్టర్ కావాలని సంకల్పించుకుంది.ఎంబీబీఎస్ పరీక్షల కోసం అహర్నిశలు కష్టపడి చదివింది.తాజాగా తన కలను సాకారం చేసుకుంది అంజలి. ఇలా 22 ఏళ్లకే ఎంబిబిఎస్ డాక్టర్ గా ఉత్తీర్ణులై అంజలి తల్లిదండ్రులకే కాక, ఆగలి మండలానికే గుర్తింపు తెచ్చింది. ఉన్నత లక్ష్యాన్ని అందుకోవడానికి పేదరికం అడ్డు కాదని ఇలా తన విజయంతోనే నిరూపించింది డాక్టర్ అంజలి మహేంద్ర.



## ప్రభుత్వ పథకాలతో పేద వర్గాలు లబ్ధి పొందాలి

**ఎమ్మెల్యే గాలి సోమశేఖర్ రెడ్డి పిలుపు**



బళ్లారి, ఫిబ్రవరి 6, మనం ప్రతినిధి: ప్రభుత్వం ప్రవేశపెట్టే వివిధ సంక్షేమ పథకాలను,పేద కుటుంబాలు లబ్ధి పొందాలని బళ్లారి సిటీ ఎమ్మెల్యే గారి సోమశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం 34 వాడ పరిధిలోని బద్రి గ్రామం సమీపంలో మురికివాడ నివాసులకు ఇంటి స్థలాల హక్కు పత్రులాలను సిటీ కార్పొరేషన్ మేయర్ ఎం రాజేశ్వరి సుబ్బరాయుడుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం సొంత ఇల్లు, స్వయం ఉపాధి, ఇలాంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని. వీటిని ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం మేయర్ రాజేశ్వరి సుబ్బరాయుడు మాట్లాడుతూ ఉక్కు పత్రాలు పేద కుటుంబాలుభద్రంగా కాపాడుకోవాలని, ఇంటి స్థలాలను అమ్మడం లాంటిచర్యలకు పాల్పడా రాదన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## జీఎం పాలెంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం



గంగవరం ఏజెన్సీ, ఫిబ్రవరి 6, మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలో చేపట్టిన ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాము అర్జున ఆధ్వర్యంలో సోమవారం జరిగింది.ఈ కార్యక్రమానికి రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొని వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ఎండగట్టారు. వైసిపి ప్రభుత్వం మహిళలకు, దళితులకు రక్ష ణ లేకుండా పోయిందన్నారు. నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అం టుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.ఈ సందర్భంగా గ్రామం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 40 కుటుంబాలు పంచాయతీ ఉప సర్పంచ్ చొడి బుల్లబ్బాయి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

## ఘనంగా వీరభద్రుని సంబరం



కె.గంగవరం, ఫిబ్రవరి 6, మనం న్యూస్: కె గంగవరం మండలం సత్యవాడ గ్రామంలో సోమవారం వీరభద్రుని సంబరం ఘనంగా నిర్వహించారు. ఉద యం వీరభద్రుని తీసుకుని జమ్మిచెట్టు వద్దకు జంగమదే వరలాతో బోనం నిర్వహించారు. అనంతరం వీరభద్రుని తీసుకుని ఆలయంలో అపగించరు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు.

## నేడు అవగాహన సదస్సు

డుంబ్రిగుడ, ఫిబ్రవరి 6, మనం న్యూస్: సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు,గృహసారథులకు మంగళవారం అవగాహన సదస్సు ఉదయం 10గంటలకు డుంబ్రిగుడ మండల కేంద్రంలో జరుగుతుందని కావున తప్పకుండా హాజరు కావాలని ఎంపిపి ఈశ్వరి కోరారు. ఈ అవగాహన సదస్సుకు అరకు ఎమ్మెల్యే ఫాల్గుణ హాజరవుతున్నరని సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులతో పాటు మండలం పరిదిలో గల ఎంపిటిసిలు, సర్పంచులు, వివిధ నామినేట్ హోదాలో ఉన్న వారు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

## స్వామి వారి హుండీ ఆదాయం రూ.40.33 లక్షలు

అంతర్వేది, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): సఖినేటిపల్లి మండలం లోని అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము, నందు సోమవారం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము నందుహుండీలు తెరచి లెక్కించగా కళ్యాణం 10 రోజులకుగాను (28-01-2023 నుండి 06-02-2023 ) ప్రధాన ఆలయ హుండిల ద్వారా రూ.39,14,267, గుర్రలక్క అమ్మవారి హుండీ రూ.01,05,586అన్నదానం హుండిల ద్వారా రూ.14,083 మొత్తంరూ. 40,33,936ఆదాయం వచ్చినట్లు అసిస్టెంట్ కమీషనర్ వి సత్యనారాయణ తెలిపారు ఈ కార్యక్రమము కోనసీమ జిల్లా దేవదాయ శాఖ అధికారి అసిస్టెంట్ కమీషనర్ కే ఎన్ వి డి ప్రసాద్ పర్యవేక్షణలో, చైర్మన్ మరియు ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ శ్రీ రాజా కలిదిండి కుమార రామ గోపాల రాజా బహద్దూర్ మరియు స్థానిక ఎంపీటీసీ బైరా నాగరాజు సమక్షములో అమలాపురం తనిఖీదారు జె . రామలింగేశ్వరరావు, ఆలయ సిబ్బంది హుండీలు తెరచి లెక్కిం చుట జరిగినది. పలు దేశాల విదేశీ కరెన్సీ వచ్చియున్నదని అయన తెలిపారు.

## ఎస్సై, కానిస్టేబుల్ ప్రిలిమ్స్‌లో ఎంపికైన ఆరుగురు విద్యార్థులకు అభినందన




తాళ్లపూడి, 6 ఫిబ్రవరి (మనం న్యూస్): తాళ్ళపూడి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 35 రోజుల పాటు 30 మందికి యస్. ఐ మరియు కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షల కొరకు శిక్షణ అందించగా ఆరు గురు అభ్యర్థులు ఎంపిక య్యారని అధ్యక్షు లు వెంకట్ ఆనందం వ్యక్తం చేసారు. నలుగురు జెంట్స్ ఇద్దరు స్త్రీలు మొత్తం ఆరుగురు ఎంపిక అయ్యారని, శిక్షణ అందించిన శిక్షకులకు, క్లాస్ రూమ్ సౌకర్యం అందించిన కరిబండి విద్యా సంస్థల డైరెక్టర్ కరిబండి త్రినాధ స్వామి కి, మెటీరియల్ అందించిన సింహాద్రి జనార్దన్ గారికి, నోట్ బుక్స్ అందించిన ప్రమోద్ కి, అల్పాహారం అందించిన డెంటల్ డాక్టర్ విజయ్ కి, డెంటల్ డాక్టర్ ప్రసన్న కు ధన్యవాదములు తెలియపరిచారు.

# ట్రాఫిక్ సమస్యలకు మాస్టర్ ప్లాన్ రోడ్లతోనే పరిష్కారం

## – కమిషనర్ అనుపమ

తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 06, మనం న్యూస్: తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలకు ట్రాఫిక్ సమస్యలను తొలగించేందుకు మాస్టర్ ప్లాన్ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి అధికారులను ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ రోడ్డు పనుల పురోగతిని సోమవారం ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కొరకే మాస్టర్ ప్లాన్ రోడ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నగర పరిధిలో ఏర్పాటు చేస్తున్న 14 మాస్టర్ ప్లాన్ రోడ్ల వల్ల ప్రజలకు, వాహన చోదకులు పూర్తిగా ఇబ్బందులు తొలుగుతాయన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలు వెంటనే తొలగించేలా చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పెండింగ్ ఉన్న టి.డి.ఆర్. బాండ్లు వెంటనే ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఏదైనా నగరం అభివృద్ధి చెందాలంటే రోడ్ల కనెక్టివిటీ ఉంటేనే సాధ్యమన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ సునీత, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, డి.ఈ. సంజీవ కుమార్, ఏసిపి బాల సుబ్రమణ్యం, సర్వేయర్లు దేవేంద్ర, మురళీకృష్ణ, ప్లానింగ్, అమెనిటీ సెక్రటరీ లు ఉన్నారు.





## ప్రతి ఉద్యోగి ఎఫ్.ఆర్.ఎస్ హాజరు తప్పనిసరి



తిరుపతిటౌన్, ఫిబ్రవరి 06, మనం న్యూస్: ముఖ ఆధారిత హాజరు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరి నమోదు చేయాలని, రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో భుహక్కు పత్రాల పంపిణీ పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కె. వెంకట రమణా రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం అమరావతి నుండి గౌ.ముఖ్యమంత్రి అడిషనల్ కార్యదర్శి ముత్యాలరాజు అన్ని జిల్లా ల కలెక్టర్లతో , జేసి లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా జిల్లా కలెక్టర్, జేసి డి.కె.బాలాజీ, స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి హాజరయ్యారు. అన0తరం సంబధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి వంద శాతం ముఖ ఆధారిత హాజరు నమోదు జరగాలని అన్నారు. చాలా చోట్ల మండల స్థాయిలో ఇంచార్చ్ లుగా వున్న కార్యాలయాల్లో ఎఫ్ ఆర్ ఎస్ నమోదు కాలేదని, ఇంచార్జులుగా వున్న అధికారుల వివరాలు సేకరించి ప్రభుత్వానికి సమర్పించాలని పదోన్నతి అవకాశాలు కల్పించే అవకాశం వుందని సూచించారు. జిల్లాలో చుక్కల, అనాదీనం భూముల వివరాలు సిద్ధంచే యాలని , రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో పెండింగ్ లేకుండా భుహక్కు ప త్రాల పంపిణీ చేపట్టాలని సూచించారు. ఎస్.సి.కాలనీలకు శ్మశాన వాటికల గుర్తింపు , కేటాయింపు త్వరగా జరగాలని సూచించారు. మరమ్మత్తుల అవసరమున్న రోడ్లు , గడప గడప లో అందిన రోడ్ల వివరాల అంచనాలు పూర్తిచేసిన జాభితా త్వరగా అందించాలని ప్రభుత్వానికి పంపాలని, అనుమతులు వచ్చిన వెంటనే పనులు పూర్తి చేయాల్సి ఉంటుందని అన్నారు.ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీర్ శంకర నారాయణ, జిల్లా ఆర్ అండ్ బి అధికారి సుధాకర్ రెడ్డి, ఎస్.సి సంక్షేమ మరియు సాధికార అధికారి చెన్నయ్య , ఇంచార్జ్ ఎఒ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## జనం నోట అన్నమయ్య సంకీర్తనలు

తిరుపతి(టీటీడీ),ఫిబ్రవరి 06, మనం న్యూస్: శ్రీ వేంకటేశ్వర స్వామి పై తాళ్ళపాక అన్నమాచార్యులు రచించిన సంకీర్తనల్లో జనబాహుళ్యంలో లేని వాటిని జనంనోట పలికించేందుకు విస్తృత ప్రచారం కల్పిస్తామని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి చెప్పారు. ఇప్పటిదాకా బాణీలు లేని సంకీర్తనలను అర్థ, తాత్పర్యాలతో సహా జనంలోకి తీసుకుని వెళ్లేందుకు టీటీడీ నడుం బిగించిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై ఈవో ధర్మారెడ్డి సోమవారం శ్రీ పద్మావతి విశ్రాంతి గృహంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా 270 కీర్తనలను స్వరపరచిన గాయకుల చేత తిరుమల నాద నీరాజన వేదికపై ఆ సంకీర్తనలను గానం చేయించేందుకు ఏర్పాటు చేస్తామన్నారు. కొత్తగా స్వర పరచి రికార్డింగ్ చేసిన అన్నమాచార్య సంకీర్తనలను టీటీడీ ఆలయాలు, సమాచార కేంద్రా ల్లో గాయకులతో పాడించడంతో పాటు, ఆసక్తి ఉన్న వారికి శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని ఆయన తెలిపారు. అన్నమాచార్య సంకీర్తనలు అం దరికీ అర్థమయ్యేలా జన బాహుళ్యంలోకి తీసుకుని వెళ్లేందుకు టీటీడీ చేస్తు న్న కృషికి సహకారం అందించాలని కోరారు.ఎస్వీబీసీ ఛైర్మన్ సాయికృ ష్ణ యాచెంద్ర,జేఈవో సదా భార్గవి, అన్నమాచార్య ప్రాజెక్టు సంచా లకులు విభీషణ శర్మ తో పాటు పలువురు గాయకులు, స్వరకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషనర్ ఛైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి అన్నమయ్య జిల్లాల్లో పర్యటన

రాయచోటి, ఫిబ్రవరి 06, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి గారు ఈ రోజు అనగా ఫిబ్రవరి ఆరవ తేదీ అన్నమయ్య జిల్లాలో విస్తృతముగా పర్యటించడం జరిగింది. వారి పర్యటనలో భాగంగా రైల్వే కోడూరు మండలంలోని రెండు చౌక కోసందుకాణములను సందర్శించి సదరు షాపులలో అధిక వ్యత్యాసములను గుర్తించిన పిదప సంబంధిత అధికారులకు కేసు నమోదు చేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. అలాగే పుల్లంపేట, రాజంపేట మరియు పెనగలూరు మండలం నందు గల వివిధ సంక్షేమ హాస్టలను సందర్శించడం జరిగినది. చేయడమైనది మొత్తము 15 తనిఖీలు నిర్వహించగా అందులో రెండు చౌక దుకాణములు 9 హాస్టలను సందర్శించడం జరిగింది.రెండు స్కూల్స్ నందు మధ్యాహ్న భోజనమును ఎవఅ మరియు నాణ్యతను పరిశీలించారు. మరియు రైల్వే కోడూరు మండలము పౌరసరఫరాల సంస్థ గోడౌను తనిఖీ చేయడమైనది. ఈ పర్యటనలో సంబంధిత జిల్లా శాఖ అధికారులు కూడా పాల్గొనడం జరిగింది. జిల్లా పౌర సరఫరాల ఆ ధికారి, అన్నమయ్య జిల్లా.

## క్రీడలతో మానసిక ప్రశాంతత

సిద్దవటం, ఫిబ్రవరి 06, మనం న్యూస్: క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని సిద్దవటం ఎస్ఐ తులసి నాగ ప్రసాద్ అన్నారు. మండలంలోని మాధవరం –1ఎ గ్రామపంచాయితీలోని ఎస్.కే.ఆర్ నగర్ లో సోమవారం వాలీ బాల్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, సిద్దవటం మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ ముమ్మడి శ్రీధర్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎస్సు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని క్రీడాకారులు ఘర్షణలకు తావివ్వకుండా ఆడుకోవాలని సూచించారు. రాజంపేట నియోజకవర్గంలోని సిద్ధవటం, ఒ ంటిమిట్ట, నందలూరు, రాజంపేట, అట్లూరు మండలాలు చెందిన దాదాపు 20 టీములు పాల్గొంటాయాని నిర్వాహకులు నాగేంద్ర, ఇంద్ర, సాయి, ఓ బులేసు, నవీన్ లు తెలిపారు.రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ ఇరగమ్ రెడ్డి సుబ్బారెడ్డి మొదటగా బాల్ వేసి వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభోత్సవం చేశారు. స్థానిక ఎంపీటీసీ సభ్యులు లక్ష్మిరెడ్డి, మాజీ సర్పంచులు మేకపాటి సుబ్బారెడ్డి, గాలి ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు.

# బతుకు ధైర్యాన్ని ఇచ్చిన టెర్రకోట

కురబలకోట, ఫిబ్రవరి 06, మనం న్యూస్: డ్వాక్రా సంఘం ద్వారా టెర్రకోట కళ బతుకు ధైర్యాన్ని ఇచ్చిందని కె. జానకి తెలిపారు. ఆమె మాట్లాడుతూ తమది సోమల దగ్గర కందూరు యని తెలిపారు. పది వరకు చదువుకున్నానన్నారు.సాధారణ కుటుంబం. ఒకప్పుడు బతుకు దెరువుకు తగిన ఆధారం ఉండేది కాదన్నారు. టెర్రకోట హస్తకళలో ప్రావీణ్యం సాధించి మూడన్నర ఏళ్లుగా కురబలకోట మండలంలోని అంగళ్లు టెర్రకోట నగర్ లో ఉంటోంది. ఈమెకు భర్త ఇద్దరు పిల్లలు. పార్వతి డ్వాక్రా గ్రూపులో బ్యాంకు లింకేజీ కింద రూ. 1.5 లక్షలు రుణం తీసుకున్నారు. అంగళ్లు హైవే పక్కన సీఎఫ్సీ ముందర టెర్రకోట స్టాల్ ఏర్పాటు చేసుకున్నారు. స్వంతంగా కుండలు, బొమ్మలు చేయడంతో పాటు స్టాల్ నిర్వహణ ద్వారా కుటుంబానికి నెలకు రూ. 30 వేల దాకా ఆదాయం వస్తున్నట్లు వెల్లడించారు. తీసుకున్న రుణాన్ని సకాలంలో చెల్లిస్తున్నారు. డ్వాక్రా గ్రూపు ద్వారా ఆర్థిక సహకారంతో కొత్త జీవితం, జీవనం లభించింది.. నికర



ఆదాయంతో బతుకు ధైర్యం వచ్చిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. పిల్లలను చదివించుకుంటున్నట్లు తెలిపారు. డ్వాక్రా సంఘం ద్వారా సున్నా వడ్డీ పథకం వర్తిస్తుంది. డబ్బు కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించకుండా డ్వాక్రా సంఘం కొండంత అండగా వుంది.జీవితంలో ఎదుగుతానన్న ధీమాను ఆమె వ్యక్తం చేశారు

# రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ

తిరుపతి, ఫిబ్రవరి 06, మనం న్యూస్: తిరుపతి జిల్లా లోని రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి ఎస్.హెచ్.ఓ. మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క పనితీరును సమీక్షించి జనరల్ డైరీ, కేసు డైరీ, కోర్టు క్యాలెండర్ వంటి పలు రికార్డులను తనిఖీ చేసి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నందు పెండిం గ్లో ఉన్న కేసులను సకాలంలో దర్యాప్తు పూర్తి చేసి, బాధితులకి సరైన న్యాయం చేసి, సైబర్ నేరాల పట్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి త్వరిత గతిన పూర్తి చేయాలనీ మహిళా సంభందిత ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించి న్యాయం చేయాలన్నారు. రామచంద్రాపురం మండలంలోని రాయలచెరువు కట్టమీద, గుండాలకోన జలపాతం వద్ద ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా నివారించేందుకు తీసుకున్న ప్రతిష్ట చర్యలలో భాగంగా పోలీస్ పికెటింగ్, డే బీట్ సిస్టం ను అమలు చేయాలని బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించే, అకతాయి చేష్టలు చేసేవారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అవసరమైతే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్ పరిధిలో ఎక్కువ భాగం గ్రామీణ రహదారులు



ఉన్నందున రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రత్యేక కార్యచరణ చేపట్టి, ప్రమాదకరమైన మలుపులు, రోడ్ క్రాసింగ్ లను గుర్తించి అక్కడ సూచిక బోర్డులను, స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా అరికట్టి, అలాగే ప్రతిరోజు స్టేషన్ పరిధిలోని ప్రధాన కూడళ్ల వద్ద విజిబుల్ పోలీసింగ్ చేస్తూ , వాహనాల తనిఖీ నిర్వహిస్తూ, పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం గ్రామాలలో తిరుగుతూ నేరాలు జరగకుండా నివారించాలన్నారు. స్టేష న్ పరిధిలో గల కేడీలు, బీసీలు పాత నేరస్తుల అనుమానితుల కదలికలపై ప్రత్యేకమైన నిఘా ఉంచుటకు బీట్ సిస్టంను మరింత మెరుగుపర చాలన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావే శమై వారి సాధకబాధలను అడిగి తెలుసుకున్న అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ క్రమశి క్షణతో అలసత్వం ప్రదర్శించకుండా,ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా విధుల యందు మానవతా దృక్పథంతో నిక్కచ్చిగా ఉండి, స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి మేమున్నామనే ధైర్యాన్ని, భరోసాన్నిచ్చి కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల మహిళా సంరక్షణ కార్యదర్శుల పనితీరుని సమీక్షించిన తర్వాత వారితో మాట్లాడుతూ నేటి సమాజంలో గృహ నిర్బం ధ మహిళ సంబంధిత విషయాలను, బాలికలు ఎదుర్కొంటున్న ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యా డ్ టచ్ మరియు పోక్సో చట్టం వంటి విషయా ల గురించి పోలీస్ స్టేషన్ పరిధిలో గల పాఠశా లల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చై తన్యవంతులను చేసి, పాఠశాలల్లో బాలికల ప ట్ల ఉపాధ్యాయుల అసభ్య ప్రవర్తన గురించి వి ద్యార్థులతో మాట్లాడి తెలుసుకొని ఏదేని అను కోని సంఘటనలు జరిగి ఉంటే ఎస్.హెచ్.ఓ. గారికి తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమం లో తిరుపతి వెస్ట్ డిఎస్పి నరసప్ప, సి.ఐ లు చంద్రశేఖర్ పిళ్ళై డి.సి.ఆర్.బి, ఓబులేష్ చంద్రగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

## - ఎమ్మెల్యే వెంకటే గౌడ

వి కోట, ఫిబ్రవరి 06, మనం న్యూస్: ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తున్నారని పలమ నేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ తెలిపారు. మండ లంలోని ముదరందొడ్డి పంచాయతీలోని సుద్దు లకుప్పం సచివాలయ పరిధిలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేపట్టారు. స్థానిక సర్పంచ్ దామోద ర్ ఆధ్వర్యంలో వారికి స్థానిక ప్రజాప్రతినిధులు నేతలు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా సుద్దులకుప్పం గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని విచారించి లబ్ధిదారులకు కరపత్రాల ను అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు జగనన్న ప్రభుత్వంలో తమకు ఎలాంటి కష్టాలు లేవని ప్రభుత్వం అందించే పథకాలు సక్రమంగా అందుతున్నాయని వారి దృష్టికి తీసుకువచ్చారు. పెంచిన నూతన పింఛన్లు తమ జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. అర్హులైన లబ్ధిదారులకు జగనన్న పక్కా గృహాలు మంజూరు చేయాలని వారి దృష్టికి తీసుకురాగా



సత్వరం సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్ని ప్రభుత్వ కార్యకలాపాలు తమ ఇండ్లవద్దే నిర్వహించుకునే వెసులుబాటును ముఖ్యమంత్రి కల్పించారని కొనియాడారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించే చర్యలు చేపట్టాలని ఉపాధి హామీ ఎపిఒ అశోక్ రెడ్డిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యువరాజ్, వైస్ ఎంపీపీ లు లక్ష్మణ రెడ్డి, తమీంమ్ ఖాన్, జిల్లా పరిషత్ సలహా మండలి సభ్యులు గౌస్, ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అమర్నాథ్, ముదరందొడ్డి సింగిల్ విండో అద్యక్షులు గోపిరెడ్డి, రెస్కో డైరెక్టర్ భూపతి యాదవ్, ఎంపీడీవో బాలాజీ వివిధ పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు, నాయకులూ తదితరులు పాల్గొన్నారు

## అమలాపురంలో మార్చి 12వ తేదీన ఉగాది జాతీయ శతాధిక కవి సమ్మేళనం



అమలాపురం ఫిబ్రవరి 6 (మనం న్యూస్): ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అమలాపురంలో మార్చి 12వ తేదీ ఆదివారం 'ఉగాది జాతీయ శతాధిక కవి సమ్మేళనం' స్థానిక సర్. సి.వి రామన్ పబ్లిక్ స్కూల్లో జరుగుతుందని శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా కవి సమ్మేళనాన్ని విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన అంశాలను చర్చించడానికి జిల్లా కమిటీ సమావేశం స్థానిక సివి రామన్ పబ్లిక్ స్కూల్ లో ఆదివారం రాత్రి జిల్లా కన్వీనర్ బి .వి.వి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ కళావేదిక జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కవి సమ్మేళనం బ్రోచర్లు విడుదల చేశారు. కవి సమ్మేళనంనువిజయవంతం చేయడానికి సభ్యులంతా సమిష్టి కృషి చేయాలని కోరారు. జాతీయ కవి సమ్మేళనానికి తన వంతు సహకారం అందిస్తానని శ్రీ శ్రీ కళావేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు నాని రాజు తెలిపారు. కవి సమ్మేళనం లో పాల్గొనే కవులు ఏ విధంగా రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించ వలసిన అవసరం లేదని పాల్గొనువారం దరికీ భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరుగుతుందని శాలువతో, మెమెంటో , సర్టిఫికెట్ తో, పూలదండతో సన్మానించనున్నట్లు కన్వీనర్ బి. వి వి.సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో అరిగెల బలరామమూర్తి, మా కే బాలా ర్జున సత్యనారాయణ, రవణం వేణుగోపాలరావు, డాక్టరు శ్రీపాద రామకృష్ణ,కడలి సత్యనారాయణ విత్తనాల వెంకటేశ్వరరావు శ్రీమతి కుంపట్ల సుభాషిని అరుణ, నాగార్జున సత్యనారాయణ, కడలి సత్యనారాయణ, కే .కుమార్ స్వామి డి లలిత పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

అమలాపురం ఫిబ్రవరి 6 మనం న్యూస్: కడియం కడియం లోని ఏ వి ఆర్ జూనియర్ కాలేజ్ లో 1996–.98 ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం 25 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. కడియపులంక శ్రీ విశ్వేశ్వర హైటెక్ నర్సరీ లో నాడు పాఠాలు చెప్పిన గురువులతో సమావేశమై నాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. నాటి అధ్యాపకులు వేదాంతం రాంబాబు, వై. సాల్మన్ రాజు, కె. రాంబాబు, ఎం. వి. రామలింగేశ్వర రావు,కిలపర్తి శ్రీనివాసరావు, పద్మావతి తదితరులను ఘనంగా సత్కరించారు.

## అభివృద్ధి పనులకు రూ.10 లక్షలు మంజూరు చేసిన ఎంపీ అనురాధ



అమలాపురం, ఫిబ్రవరి 6, మనం న్యూస్: ఉప్పలగుప్తం మండలం గోపవరం-సరిపల్లి ఎంపిటిసి సభ్యుడు కొంకి ఏడుకొండలు సోమవారం అల్లవరం మండలం మొగళ్ళమూరు లోని ఎంపి కార్యాలయంలో అమలాపురం ఎంపి చింతా అనురాధనం మర్యాదపూర్వకంగా కలిశారు.తన పరిధిలోని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎంపిటిసి ఏడుకొండలు ఎంపి అనురాధకు విన్నవించారు. స్పందించిన ఎంపి అనురాధ అభివృద్ధి పనులకు రూ.10 లక్షలు మంజూరు చేశారు.ఈ సందర్భంగా ఎంపి అనురాధకు ఏడుకొండలు కృతజ్ఞతలు తెలిపారు.

## టీటీడీ ఆడిట్ విభాగం డైరీ ఆవిష్కరణ



తిరుపతి (టీటీడీ), ఫిబ్రవరి 06, మనం న్యూస్: టిటిడి ఆడిట్ విభాగం రూపొందించిన 2023 డైరీని ఈవో ఎవి.ధర్మారెడ్డి సోమవారం తిరుపతిలోని పరిపాలనా భవనంలో ఆవిష్కరించారు. ఆడిట్ విభాగం తొలిసారి రూపొందించిన ఈ డైరీలో ఉద్యోగులకు ఉపయోగపడేలా ఆడిట్ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని పొందుపరిచారు. ఆవిష్కరణ కార్యక్రమంలో ఆడిట్ విభాగం జాయింట్ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, ఆడిట్ అధికారులు రామ్మూర్తి, లక్ష్మీ, ప్రభావతి, ఏఏఓలు విశ్వనాథ్ రాయలు,రఘురాం, పూర్ణిమ,రామారావు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయిన విద్యార్థిని ఇందు



రామసముద్రం, ఫిబ్రవరి 06, మనం న్యూస్: రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన అరికెల పాఠశాల విద్యార్థిని ఇందు. రామసముద్రం మండలం అరికల ఉన్నత పాఠశాలలో,9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎస్ ఇందు స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో కార్వేటినగరంలో జరిగిన వాలీబాల్,ఈ నెల 4వ తేదీన అండర్ 14జిల్లా స్థాయి బాలికల వాలిబాల్ పోటీలవిభాగంలో, అరికల, ఉన్నతపాఠశాల విద్యార్థిని అయిన 9వ తరగతి చదువుతున్న ఎస్ ఇందు అద్వితీయమైన ప్రతిభచాటి జిల్లాజట్టుకు ఎంపిక అయ్యింది. పల్నాడుజిల్లా నరసరావుపేటలో ఈనెల 14వ తేది నుండి 16వ తేది, వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లాతరుపున పాల్గొనడం జరుగు తుందిఅని పాఠశాల ప్రార్థనోపాధ్యాయులు, గురునాదమ్, పీడీ వంశీ తెలిపా రు. ఉపాధ్యాయలు, గ్రామస్తులు, విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

## ఘనంగా చక్రస్నానోత్సవం

• భారీగా తరలివచ్చిన భక్తులు



అంతర్వేది, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామంలో సుప్రభాత, కైవారాలు, నిత్య నీరాజనాల మధ్య కళ్యాణ కాంతులతో సోభాయమానంగా విరాజిల్లుతున్న అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి వారి పరిణయోత్సవాల్లో భాగంగా 9వ రోజు మాఘ పౌర్ణమి పర్వదినం ఆదివారం స్వామి వారి చక్ర స్నానోత్సవం ఘనంగా నిర్వహించారు ఆలయం నుండి స్వామివారిని ఊరేగింపుగా తీసుకువచ్చి సముద్రతీరంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదేశంలో స్వామివారికి చక్ర స్నానోత్సవం నిర్వహించారు అనంతరం స్వామివారిని ఆలయంలోనికి ఊరేగింపు గా తీసుకువెళ్లారు మాఘ పౌర్ణమి ఆదివారం కావడంతో భక్తుల రద్దీ అధికమైంది స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నారు ఉచిత దర్శనం తో పాటు, 100 రూపాయలతో సీఘ్ర దర్శనానికి సైతం భక్తులు బారులు తీరారు. టిక్కెట్ల కోసం ఆలయం ఎదురుగా ఏర్పాటుచేసిన కౌంటర్ల వద్ద సక్రమంగా క్యూలైన్లు లేకపోవడంతో ఒక దశలో తోపులాట చోటు చేసుకుంది టిక్కెట్లు విక్రయించే కౌంటర్ ఎదురుగానే పోలీస్ అవుట్ పోస్టు ఉన్నప్పటికీ ఎవరూ కూడా భక్తులను క్యూ లైన్ లో పంపే ఏర్పాట్లు చేయలేదు. ఆలయం లోపల క్యూలైన్లను ఏర్పాటు చేశారు మాగ పౌర్ణమి సందర్భంగా సముద్ర స్నానాలకు అధికంగా భక్తుల రావడంతో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు ట్రాఫిక్ ను చక్కదిద్దారు. ఆలయ ఏ సి సత్యనారాయణ, పోలీస్ అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## సీఆర్పీఎఫ్, పోలీసు ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమంలో రగ్గులు పంపిణీ



జి.మాడుగుల, ఫిబ్రవరి 6, మనం న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా జి మాడుగుల. మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం నుర్మతి ఏ ఓ పి లో సిఆర్పిఎఫ్ పోలీసులు స్థానిక పోలీసులు సంయుక్తంగా మారుమూల గిరిజనులతో సామాజిక సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగుమండిబ దిగుమండిబ , తోక గరువు గ్రామాల్లో ఉన్న వృద్ధులు మహిళలు పాల్గొన్నారు వీరికి రగ్గులు దుప్పట్లు పంపిణీ చేశారు,ఇందులో భాగంగా జి మాడుగుల సిఐ సత్యనారాయణ వారి గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీ గ్రామాల్లో సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మీకు ఏ సమస్య ఉన్న నిర్భయంగా పోలీసు స్టేషన్ కి రావాలని అన్నారు అన్నారు. ప్రతి గ్రామంలో వైద్య సదుపాయం అంతంత మాత్రమే అందుబాటులో వుందని కొన్ని ముఖ్యంగా మెడికల్ క్యాంపు కావాలని కోరారు. దీనికి బదులిస్తూ వారంలో ఎగుమండిబా గ్రామంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా సెకండ్ ఇన్ కమాండ్ నేవల్ కిషోర్ చౌదరీ, పాల్గొని గిరిజనల సమస్యలను అడిగి తెలుసుకుని అవకాశం ఉన్న ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సు శ్రీనివాస్ మరియు అవుట్ పోస్ట్ పోలీస్ సిబ్బంది ఉదయ్, అప్పలరాజు, సత్యారావు సిఆర్పిఎఫ్ సిబ్బంది గ్రామ పెద్దలు ఆయా గ్రామాల గిరిజనులు , మహిళలు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక స్థల సేకరణకై గ్రామసభ ఏర్పాటుచేసిన తహసీల్దార్



దేవీపట్నం, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): అల్లూరి సీతారామరాజుల్లా, రంపచోడవరం నియోజకవర్గం,దేవీపట్నం మండలం, దేవారం గ్రామ పంచాయతీకి ఆనుకుని ఉన్న ఆర్ అండ్ ఆర్ కాలనీలైన (1) మూలపాడు గ్రామం (2) దండంగి (3) గంగంపాలెం (4) తొయ్యేరు (5) గానుగుల గొంది గ్రామాల నిర్వాసితులు ప్రజలతో దేవారం గ్రామపంచాయతీ సర్పంచ్ తుర్రం రమాదేవి మరియు దేవీపట్నం మండలం వైఎస్ఆర్సిపి యూత్ కన్వీనర్ మరియు శరభవరం, దేవారం ఎంపిటిసి తుర్రం జగదీష్ దొర అధ్యక్షతన ఈ గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ గ్రామసభలో దేవీపట్నం తాసిల్దార్ పి.రామకృష్ణ దృష్టికి ఐదు గ్రామాల నిర్వాసితులకు ఒకే చోట స్మశాన వాటిక ఏర్పాటు చేయడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలియజేశారు.కావున ఒక్కొక్క గ్రామానికి ప్రత్యేకంగా స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.మరి ముఖ్యంగా గానుగుల గొంది గ్రామానికి ఈ (1) మూలపాడు (2) దండంగి (3) గంగంపాలెం (4) తొయ్యేరు నాలుగు గ్రామాలతో సంబంధం లేకుండా ప్రత్యేకంగా స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం ఐదు గ్రామాలలో 317 కుటుంబాలు నివాసం ఉంటున్నామన్నారు.అలాగే ఐదు ఈ గ్రామాలకు మంచినీటి చేతిపంపులు లేక మంచినీళ్లకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు.కావున వెంటనే మంచినీటి చేసి పంపులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. 18 సంవత్సరాల నిండిన వారికి ఆర్ అండ్ ఆర్ కాలనీ ఇల్లు ఏ గ్రామానికి ఆ గ్రామం ప్రత్యేకంగా నిర్మించాలన్నారు. అలాగే మరి కొంతమంది ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తిగా అందలేదని విజ్ఞప్తి చేశారు. అలాగే ఒక మహిళకు సెంటు భూమి లేకపోయినా రేషన్ కార్డు, పెన్షన్ తొలగించారని తెలియజేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ పి.రామకృష్ణ మాట్లాడుతూ ఈ సమస్యలన్నిటిని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో శివ,వీఆర్వో విగ్నేష్,గ్రామ సచివాలయం గ్రేడ్ 5 సెక్రటరీ భరత్,గ్రామ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ కన్నబాబు,వి.ఆర్.ఏ బుజ్జి మరియు ఐదు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్పందనకు 11 ఫిర్యాదులు

• ఎస్పీయా రవి ప్రకాష్

భీమవరం, ఫిబ్రవరి 6, మనం బ్యూరో: భీమవరం డీస్పీ గారి కార్యాలయంలో జిల్లా పోలీస్ స్పందన కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది ఈ స్పందన కార్యక్రమానికి 11 ఫిర్యాదులు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం – జిల్లా ఎస్ పి యు. రవి ప్రకాష్ సమస్యలను చట్టప రిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. స్పందన పిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని సూచించిన జిల్లా ఖ్కి రవి ప్రకాష్. నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 11 ఫిర్యాదులు రాగా (మహిళలు–08 మరియు పురుషులు–3) వాటిలో సివిల్ వివాదాలు–6, ఇతర సమస్యలు సంబందించి–2, కుటుంబ కలహాలు–3, ఫిర్యాదులు అందినాయి. అందులో భీమవరం సబ్ డివిజన్–04 ఫిర్యాదులు, నరసాపురం సబ్ డివిజన్–07, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా శ్రీ స్పెషల్ యు. రవి ప్రకాష్ ఐఖి గారు నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు మరియు ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు ఎస్పీ గారి ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి యొక్క సమస్యలపై ఖ్కి గారు సానుకూలంగా స్పందించి, స్వీకరించి సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు.

హెల్మెట్ ధరించడం తలకు భారం కాదు 'రక్షణ '– జిల్లా ఎస్పీ రవిప్రకాష్.2 వీలర్ వాహనదారులు అందరు తప్పని సరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలి₹హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే హెల్మెట్ కొనిపిస్తాం,లేదా హెల్మెట్ తెచ్చుకుంటే నే వాహనం విడుదల చేస్తాం.₹–ఎస్పీ2వీలర్ వాహనంతో రోడ్ ఎక్కితే హెల్మెట్ ధరించడం తప్పనిసరి –ఎస్పీ లోకల్ పీపుల్ అయినా రోడ్ మీద కి వస్తే హెల్మెట్ తప్పినిసరిగా ధరించాలి.ఫిబ్రవరి 1 వ తారీకు నుంచి మార్చ్ 1 వ తారీకు వరకు ప్రతి రోజు ఉదయం 08గంటల నుండి రాత్రి 10 గంటల వరకు జిల్లా అంత హెల్మెట్ ల మీద స్పెషల్ డ్రైవ్ జరుగుతుంది, ఈ డ్రైవ్ లో హెల్మెట్ ధరించని వాహనదారులు కు ఎటువంటి జరిమానా విధించకుండా, వాహనం సీజ్ చేసి అక్కడే హెల్మెట్ కొనిపించడం లేదా ఇంటి వద్ద ఉంటే తెప్పించడం తరువాత వాహనం విడుదల చేయడం జరుగుతుంది.ఎస్పీ మాట్లాడుతు రోడ్ ప్రమాదాలు లో చనిపోతున్న ఎక్కువ 66శాతం మంది హెల్మెట్ లేక తల పగిలి చనిపోతున్నారు అని, అదే విధంగా చనిపోయిన వారిలో ఎక్కువ యువత ఉంటుంది అని అందుకే ప్రతి 2 వీలర్ వాహనందరుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఇంటి నుంచి బయటికి రావాలని, ఆలా రాకుండా రోడ్ మీదకి వస్తే కౌన్సిలింగ్ నిర్వహించడం తరువాత హెల్మెట్ కొనిపించి పంపిస్తాం, పోలీస్ వారు ఆపినపుడు సమయం ఆలస్యం కాకుండా ఆఫీస్ కి వెళ్ళే వారు స్టూడెంట్స్ ఇతర పనులు మీద వెళ్లే వారు తప్పనిసరిగా ధరించాలి అని తెలిపారు.


# పాలిటెక్నిక్ విద్యార్థులకు సెమికాన్ రంగంలో తక్షణ ఉపాధి

• సాంకేతిక విద్యాశాఖ సంచాలకురాలు చదలవాడ నాగరాణి

• ప్రభుత్వ ముందుచూపు ఫలితంగా రాష్ట్రంలో క్యాంపస్ డ్రైవ్

• తొలిగా 600 మందికి స్మార్ట్ డివి టెక్నాలజీస్ అవకాశం

విజయవాడ టౌన్, ఫిబ్రవరి 6, (మనం ప్రతినిధి): పాలిటెక్నిక్ విద్యార్థులకు సెమికాన్ రంగంలో తక్షణ ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని సాంకేతిక విద్యా శాఖ సంచాలకురాలు చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రపంచ ఐపి ఉత్పత్తుల దిగ్గజం స్మార్ట్ డివి టెక్నాలజీస్ చిత్తూరు జిల్లాలో స్థాపించనున్న సంస్థలో ఈ సంవత్సరం 600 మంది పాలిటెక్నిక్ చివరి సంవత్సరం విద్యార్థులు ఉద్యోగ అవకాశాన్ని అందుకోనున్నారని వివరించారు. స్మార్ట్ డివి టెక్నాలజీస్ ఈ నెలలో పాలిటెక్నిక్ విద్యార్థులకు ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్ననేపథ్యంలో, మంగళగిరి కమీషనర్ కార్యాలయం నుండి సోమవారం రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులతో నాగరాణి దృశ్య శ్రవణ విధానంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం కారణంగా సెమీకండక్టర్ రంగంలో విస్తృత ఉద్యోగ అవకాశాలు రానున్నాయన్నారు. స్మార్ట్ డివి టెక్నాలజీస్ నిర్వహిస్తున్న క్యాంపస్ డ్రైవ్ లో అత్యధికంగా అవకాశాలు పొందగలిగేలా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్స్ కు దిశా నిర్దేశం చేసామన్నారు. ఈనెల 25వ తేదీన నిర్వహించనున్న రాత పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేసేలా ప్రత్యేక కార్యాచణ సిద్దం చేసామన్నారు. స్మార్ట్ డివి టెక్నాలజీస్ ఎండి దీపక్ కుమార్ మాట్లాడుతూ చిత్తూరులో ఈ ఏడాది జూలైలో ప్రారంభించనున్న తమ కంపెనీ కోసం ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్, ఎలక్ట్రికల్, ఇన్స్ట్రుమెంటేషన్ విభాగాలలో డిప్లమో చివరి సంవత్సరం విద్యార్థులకు రిక్రూట్మెంట్ నిర్వహిస్తున్నామన్నారు. సెమీ కండక్టర్ విభాగంలో హార్డ్ వేర్ ఉద్యోగులకు సాఫ్ట్ వేర్ ఉద్యోగుల కంటే ఎక్కువగా జీతభత్యాలు లభిస్తున్నాయన్నారు. హార్డ్ వేర్ ను కెరీర్ గా ఎంచుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. హైబ్రీడ్ విధానంలో జరిగిన ఈ సమావేశంలో శిక్షణ, ఉపాధి ఉపసంచాలకులు డాక్టర్ ఎంఏవి రామకృష్ణ, ఓఎస్డిలు ఎం. తిప్పేస్వామి, వి. చైతన్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్న బీజేపీని ప్రజలు వ్యతిరేకించాలి

• కాంగ్రెస్ పార్టీ నిరసన




డుంబ్రిగుడ (అరకులోయ), ఫిబ్రవరి 6, మనం న్యూస్: ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వానికి దేశ ప్రజలు వైటిరేకించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాచిపెంట శాంతకుమారి పిలుపునిచ్చారు. సోమవారం అరకులోయ కేంద్రంలో ఉన్న ఎస్బిఐ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పాచిపెంట శాంతకుమారి మాట్లాడుతూ ఆనాడు భారతదేశ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ గుండుసూది నుండి రైలు ఇంజన్లు, విమానాశ్రయాలు, అనేక జాతీయ పరిశ్రమలు, జాతీయ బ్యాంకులు స్థాపిస్తే ఈనాడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎనిమిదెళ్ళ పరిపాలనలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలను లూటీ చేస్తూ అనిల్ అంబానీ, ఆదానిలకు జాతీయ బ్యాంకులు, ఎల్ఐసి, బీపీసీఎల్, హెచ్పీసీఎల్, ఐఓసీఎల్, విశాఖ ఉక్కు వంటి పరిశ్రమలు హోల్సేల్ గా ప్రైవేట్ కంపెనీలకు అమ్మకం పెట్టడం దుర్మార్గమని అన్నారు. ప్రైవేటు పరం చేస్తున్న విషయంపై కాంగ్రెస్ పార్టీ తరుపున పూర్తిగా ఖండిస్తూ వ్యతిరేకిస్తున్నామని శాంతకుమారి మీడియా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజల కోసం సంపాదించిన ఆస్తులన్నీ బిజెపి పార్టీ ప్రైవేటు వ్యక్తులకు అమ్మకం చేస్తుందని రాబోయే 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని యధావిధిగా జాతీయ బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థ, ఆస్తులు కాపాడుతరని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొర్రా పోతురాజు, మండల అధ్యక్షుడు బోయి మోహన రావు, మండల ప్రధాన కార్యదర్శి శెట్టి భగత్ రాం, అనంతగిరి అరకువేలి మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నందుల వరలక్ష్మి, గొల్లోరి పద్మ, కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలికేట్ పి చిన్నస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయి రఘు, టి భీమారావు, కుమిడిశెట్టి సుశీల, గంజాయి జ్ఞాన సుందరి పాల్గొన్నారు.

## దొంతి కుర్రులో ఇదేం ఖర్మ కార్యక్రమం



కాట్రేనికోన, ఫిబ్రవరి 6, (మనం న్యూస్): డాక్టర్ బి. ఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం దొంతికుర్రు పంచాయతీ పరిధిలో పెదచెరువు, దూల్లోరిగట్టు తదితర గ్రామాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రస్తుత ప్రభుత్వ వైపల్యాలను స్థానిక ప్రజలకు వివరించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు, కాట్రేనికోన మండల సీనియర్ నాయకులు, పల్లంకుర్రు యూనిట్ ఇంచార్జ్ వెంట్రు సుధీర్, తెలుగుదేశం పార్టీ బి.సి సెల్ జిల్లా అధికార ప్రతినిధి విత్తనాల వెంకట రమణ, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు కాశి నరేష్ బాబు, దొంతికుర్రు తెలుగుదేశం పార్టీ గ్రామకమిటీ అధ్యక్షులు యనమదల వెంకట రమణ, గెద్దనపల్లి సర్పంచ్ దంతులూరి సీతారామ కృష్ణంరాజు, కంచర్ల రామకృష్ణ, కడలి వెంకట సత్యనారాయణ, మోటమర్రి సత్యనారాయణ, మాజీ నీటిసంఘం అధ్యక్షులు విత్తనాల బుజ్జి, మాజీ ఎంపీటీసీ కముజు లక్ష్మీరమణా రావు, గంగుమళ్ళ భద్రరావు, సత్తాల ప్రసాద్, సానబోయిన శ్రీహరి, వెంట్రు భాస్కరరామిరెడ్డి, పచ్చిమాల బాలయ్య, పచ్చిమాల సత్యనారాయణ, నక్కా నాగేశ్వర రావు, బొంతు నాగమానేశ్వరరావు, మోర్త ప్రసాద్, రామకృష్ణ, కముజు రాంబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ విషయంపై ఎంక్వయిరీ చేసిన ,జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ)



దేవీపట్నం ఫిబ్రవరి 6 (మనం న్యూస్): అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం,ఇందుకూరు పేటలో ఉన్న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రోటోకాల్ విషయంపై మండల అధికారులను విచారించడం జరిగింది.తఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) కొండలరావు సమక్షంలో గత 2002 సంవత్సరం ఫిబ్రవరి ఎనిమిదో తేదీన దేవీపట్నం మండలం లోని శరభవరం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన సచివాలయం ప్రారంభోత్సవానికి దేవారం గ్రామపంచాయతీ సర్పంచ్ తుర్రం రమాదేవి కి ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర కి ప్రోటోకాల్ ప్రకారం శిలాఫలకంపై పేర్లు నమోదు చేయకపోవడం మరియు ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించలేదని గత సంవత్సరం ఫిబ్రవరి నెల లో ఇచ్చిన ఫిర్యాదు పై ఎంక్వయిరీ నిమిత్తం స్థానిక దేవి పట్నం మండలం ఎంపీడీవో డి.ఎన్.రత్నకుమారి ని, గతంలో పనిచేసిన శరభవరం సచివాలయ పంచాయతీ సెక్రెటరీ పి.మోహన్ ని, ప్రస్తుత శరభవరం సచివాలయం పంచాయతి సెక్రటరీ లోవ బాబులతోపాటు దేవారం గ్రామపంచాయతీ సర్పంచ్ తుర్రం రమాదేవి మరియు శరభవరం, దేవారం ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర లను ఎంక్వయిరీ చేసి ఐదుగురు నుండి స్టేట్మెంట్ రికార్డ్ చేసుకున్నరని దేవీపట్నం మండలం వైఎస్ఆర్సిపి యూత్ కన్వీనర్ మరియు శరభవరం,దేవారం ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర ఓ ప్రకటనలో తెలిపారు.

### నయనానంద మనోహరంగా పెనుగంచిప్రోలు

# తిరుపతమ్మ గోపయ్యల కళ్యాణ మహోత్సవం

• పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను దంపతులు





పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 6 (మనం న్యూస్ బ్యూరో): ఆశేష భక్తజనం తిరుపతమ్మ అమ్మవారి గోపయ్య స్వాముల నామ స్మరణల మధ్య పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారు గోపయ్యల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని గోపయ్య స్వామితో విద్యుత్ దీపాలు పూలతో అలంకరించిన ప్రత్యేక కల్యాణ మండపంలో వైభవంగా నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుండి విచ్చేసిన అశేష జనవాహిని తిరుపతమ్మ మాలధారులు అమ్మవారి నామస్మరణ చేస్తుండగా వేద పండితులు శాస్త్రోక్తంగా తిరుపతమ్మ గోపయ్యల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. జగ్గయ్యపేట శాసన సభ్యులు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను విమల భాను దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి లీలా కుమార్ ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు మరియు పాలకమండలి సభ్యులు ఈ కళ్యాణ ఉత్సవంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో పలువురు ప్రముఖులు నేతలు పాల్గొని అమ్మవారిని స్వామివారిని దర్శించుకొని సేవించుకున్నారు. కళ్యాణ ప్రాంగణంలో దేవదాయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. నందిగామ ఏసిపి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జగ్గయ్య పేట సిఐ అడప నాగ మురళి పర్యవేక్షణలో పెనుగంచిప్రోలు జగ్గయ్యపేట చిల్లకల్లు వత్సవాయి ఎస్సులు సిబ్బంది ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను నిర్వహించారు.





## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ప్రయోజనాలు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 6 (మనం న్యూస్) : ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని రైతు సాధికారక సంస్థ ఎన్ఎఫ్ఎంటీ కె.నాగేశ్వరమ్మ అన్నారు. ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏపీసీఎన్ఎఫ్ ప్రాజెక్టు సంస్థ వారు సోమవారం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రసాయన రహిత ఎరువులతో పండించిన పంటలు ఆరోగ్యకరమన్నారు. ఘన జీవామృతం, బీజామృతంతో విత్తన శుద్ధి చేసి ద్రవ జీవామృతం, బ్రహ్మాస్త్రం, అగ్నిస్త్రం లాంటివి వినియోగించి రైతులు పండిస్తున్నట్లు చెప్పారు. ప్రతి సోమవారం తహసీల్దార్ లేక ఎంపీడీవో కార్యాలయాల వద్ద స్పందన జరుగుతున్నందన స్టాల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతు ఉత్పత్తులు తోటకూర, మెంతుకూర, గోంగూర, చుక్కకూర, సొర కాయలు, బెండ, దోస, వంగ, ములక్కాయలు, టమోటాలు విక్రయిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రైతు సాధికారిక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలన మారాలంటే పవన్ రావాలి



తాళ్లపూడి, ఫిబ్రవరి 6, (మనం న్యూస్): పవన్ రావాలి, పాలన మారాలి అంటూ నినాదంతో తాళ్ళపూడి మండల జనసేన పార్టీ ప్రజలను కలుసుకునేందుకు శ్రీకారం చుట్టారు. మండలం లోని అన్నదేవరపేట నుండి ఈ కార్యక్రమాన్నీ ప్రారంభించిన జనసేన మండల అధ్యక్షులు గంట శివరామకృష్ణ మాట్లాడుతూ నలుగురు ఆశావహులుతో కలిసి జనసేన ప్రచార యాత్ర ప్రారంభించింది అన్నారు. ఇంటింటికి వెళుతూ ప్రజాలను కలిసి జనసేన పార్టీని గెలిపించాలని కోరారు. ఆశావహులుగా ఉన్న ఏడిద వీర రాఘవులు, విజయ కుమార్, శుభాషిణి, సీతాలు తోపాటు మండలం లోని పలువురు జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు. జనసేన సిద్ధాంతాలను వివరిస్తూ యాత్ర కొనసాగించారు. 200 మంది కి పైగా అభిమానులు పాల్గొన్నారు. జనసేన పార్టీ నాయకులు ఏడిద వీర రాఘవులు జనసేన సిద్ధాంతాలు వివరిస్తూ కరపత్రం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ నాయకులు గాయత్రి వెంకటేశ్వరరావు, నామన చిన బోరయ్య, చెవ్వూరి రాము తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పసుపు, అల్లంకు గిట్టుబాటు ధర లేక రైతు ఇక్కట్లు

• టీడీపీ నాయకుడు ముక్కలి మహేష్



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంతంలో గిరిజనులు పండించే వాణిజ్య పంటలైన పసుపుకు, అల్లంకు పంటలకు మద్దతు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, వెంటనే మద్దతు ధర ప్రకటించాలని ఉమ్మడి జిల్లా టిడిపి మాజీ కార్యదర్శి ముక్కలి మహేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గిరిజన రైతులు పండించే పసుప, ఇతర వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధర లేకా రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రైతులకు కనీసం పెట్టుబడి డబ్బులు కూడా రావటం లేదని ఆయన అన్నారు. గిరిజన రైతుల ఆవేదనను గుర్తించి వీటికి మద్దతు ధర ప్రకటించి రైతు భరోసా కేంద్రాలలో పసుపు అల్లం మరియు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## విలువలు గల మేధావులను శాసనమండలికి ఎన్నుకోవాలి

### బహుజన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ సందే మాధవరావు



గుంతకల్లు, ఫిబ్రవరి 6 మనం న్యూస్ : సమాజంలో మహనీయుల మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేడ్కర్ ఆశయాలు సాధనకు, విలువలతో కూడిన వ్యక్తులను శాసన మండలి కి ఎన్నుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సందే మాధవరావు అన్నారు. శాసన మండలికి ఎన్నుకోవడానికి చదువుకున్నటువంటి ఉపాధ్యాయులు ఆలోచన చేయాలన్నారు. స్టూడెంట్స్, టీచర్స్ ఎడ్యుకేటర్స్ పేరెంట్స్ సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు తో కలిసి కర్నూల్ లో మేధావులను కలసి చర్చించారు. ప్రజాస్వామ్యంలో ఓటును మేధావులు డబ్బుకు ,విందులకు ప్రలోభాలకు అవకాశం ఇవ్వరాదన్నారు. చట్టసభలలో కార్పొరేట్ శక్తులు బినామీ వ్యక్తులు నేరగాళ్లు ఏమాత్రం విద్యారంగమునకు సంబంధం లేని వారు పోటీ చేయడానికి ముందుకు వస్తున్న తరుణంలో ఉపాధ్యాయ మేధావులు ఒక సారి ఆలోచించాలన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన బహుజన మేధావి విద్యా వంతుడు డాక్టర్ సందే మాధవరావుకు ప్రతి ఒక్కరు సహకరించి విద్యా ఉపాధ్యాయ రంగంలోని సమస్యల పరిష్కారం కోసం కృషి చేయుటకు అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఇందులో విద్యావేత్తలు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం సామాజికవేత్తలు హాజరయ్యారు. రాయలసీమ కన్వీనర్ జె వి. కృష్ణయ్య రాయలసీమ డాక్టర్స్ ఫోరం కార్యదర్శి డాక్టర్ జి మల్లికార్జున నిరుద్యోగుల వేదిక అధ్యక్షుడు శ్రీనివాస్ ఉపాధ్యాయులు వెంకటేశులు, విశ్రాంత ఉద్యోగి రాముడు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కరపత్రాలు విడుదల



ధర్మవరం, ఫిబ్రవరి 6 మనం న్యూస్ : పట్టణంలోని దుర్గా నగర్ లో ఈనెల 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు శ్రీ శీతల దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సాకే చిన్న కృష్ణ, బెస్త రామకృష్ణ లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయంలో మహోత్సవ వేడుకలకు సంబంధించిన కరపత్రాలను ఆలయ అధ్యక్షులు సాకే చిన్నికృష్ణ, బెస్త రామకృష్ణ, దుర్గా నగర్ వార్డ్ ఇంచార్జ్ బాలిరెడ్డి సింగం రామాంజనేయులు, గౌరవం రాము, బోయ లక్ష్మీనారాయణ పోతలయ్య, వంకదారి నాగరాజు, నారాయణ స్వామి, బాబయ్యలు విడుదల చేశారు. అనంతరం చిన్ని కృష్ణ మాట్లాడుతూ ఈ వేడుకలు కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, ప్రజల సహాయ సహకారాలతో, నిర్వహిస్తామని తెలిపారు. ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలతో పాటు వివిధ హోమాలు, వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ అర్చకుల పూజలు, ఉంటాయన్నారు. చివరి రోజు 12వ తేదీ ఆదివారం విగ్రహ ప్రతిష్ట తో పాటు అన్నదాన కార్యక్రమం కూడా ఉంటుందని తెలిపారు. ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని కూడా అత్యంత వైభవముగా నిర్వహిస్తామని తెలిపారు. కావున అధిక సంఖ్యలో భక్తాదులందరూ కూడా పాల్గొనవలెనని వారు కోరారు.

## సజావుగా బహిరంగ వేలం.. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున



ధర్మవరం, ఫిబ్రవరి 6 మనం న్యూస్ : పట్టణంలోని కొత్త కూరగాయల మార్కెట్, షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణములో అదనంగా నిర్మించిన 21 షెడ్లకు నెలసరి అద్దె ప్రాతిపదికన బహిరంగవేలము సోమవారం సజావుగా జరిగిందని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ వేలంపాట మున్సిపల్ వైస్ చైర్మన్ లు పెనుజూరు నాగరాజు, భాగ్యలక్ష్మి ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మొత్తం 21 సెడ్లకు ప్రతినెల రూ.31,400 మున్సిపల్ కార్యాలయానికి ఆదాయం వస్తుందని, వేలం పాటలో సర్కారు పాటగా ఆ షెడ్లకు సంబంధించిన వాటి ప్రకారం 98 రూపాయల నుండి 975 రూపాయల వరకు వేలం వేయడం జరిగిందన్నారు. ఇందులో ఎస్సీ క్యాడర్కు చెందిన ఐదు షెడ్లకు 98 రూపాయలు సర్కారు పాట పాడగా, 200 రూపాయలు తో అధికంగా ఐదు మంది వేలం పాట పాడారని తెలిపారు. మిగిలిన సెడ్లను సర్కారు పాటగా రూ.975 ప్రకారం వేలంపాట వేయగా రూ.1,100 ల నుంచి రూ.2,800 వరకు అధికంగా పాడటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గజ్జల శివ, ఆర్వో ఆనంద్, మున్సిపల్ డి ఈ వన్నూరప్ప ,ఆయా సచివాలయాల అడ్మిన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నివాళులుర్పించిన ఎమ్మెల్యే



నల్లచెరువు, జనవరి 6,మనం న్యూస్ : నల్లచెరువు మండల కేంద్రం లో పోలీస్ స్టేషన్ వీధిలో నివాసం ఉంటున్న గాజే ఖాన్ పల్లికి చెందిన పి. శాంతమ్మ (40) అనే మహిళ అనారోగ్యం తో ఆదివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్ధారెడ్డి, స్థానిక నల్లచెరువు వైఎస్ ఆర్ సీపీ నాయకులతో కలిసి సోమవారం మృతదేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ శంకర్, కో ఆప్షన్ బట్టి హైదరవలి, మాజీ సర్పంచ్ రవికుమార్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రమణ,రాజప్ప, దొడ్డప్ప, తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# చెప్పాడంటే చేస్తాడంతే

### - ఎన్నికల హామీలు అమలులో దేశానికే ఆదర్శం జగన్మోహన్ రెడ్డి

### - ఎమ్మెల్యే తిప్పేస్వామి



అమరాపురం, పిబ్రవరి 6, మనం న్యూస్: చెప్పాడంటే చేస్తాడంతే అన్నట్టుగా ఎన్నికల హామీలను అమలుపర్చడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు.మండలంలోని పంచాయతీ కేంద్రమైన బసవనపల్లిలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎమ్మెల్యే తో పాటు రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్లకు స్థానిక సర్పంచ్,ఎంపీటీసీ,తదితర ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు,గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు.శాలువా కప్పి పూలమాలలు వేసి సత్కరించారు.వైసిపి పాలనలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్దిదారులకు వివరిస్తూ,ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ వాటి పరిస్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తూ ఇంటింటా పర్యటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో వైసిపి అధినేత ప్రకటించిన నవరత్నాలు పథకాలను అక్షర సత్యంగా అమలుపరుస్తూ ప్రజా సంక్షేమమే పరమావదిగా జగన్ నిరంతరం శ్రమిస్తున్న విషయం తెల్సిందే.ప్రభుత్వపనితనం పట్ల ప్రజల్లో రోజురోజుకు నమ్మకం ఆదరణ పెరుగుతున్నది చూసి ఓర్వలేని చంద్రబాబు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.టిడిపి పరిస్థితి ప్రస్తుతం విలువలేని కాసుల తయారైందన్నారు.దింతో వారు పిచ్చిపట్టి రోడ్లలో తిరుగుతున్నారన్నారు. ఏదిఏమైనను వచ్చే ఎన్నికల్లో మరొక్కసారి జగన్మోహన్ రెడ్డిని ప్రతిఒక్కరు మరొక్కసారి నిండుమనసుతో దీవించి ప్రజాసంక్షేమ పథకాలను యథావిధిగా కొనసాగించేందుకు అవవకాశం కల్పించాల్సిందిగా ఎమ్మెల్యే,చైర్మన్‌లు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ,రాష్ట్ర కుంచిటివక్కలిగా కార్పొరేషన్ డైరెక్టర్ రాజేశ్వరి,తదితర ప్రజాప్రతినిధులు,మండలంలోని పలు శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు,సచివాల సిబ్బంది,అంగన్వాడీ,ఆశా వర్కర్లు,గ్రామ వాలంటీర్లు,వైసిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## డిపో ఆదాయ అభివృద్ధికి ప్రజలు సహకారం ఎంతో అవసరం...

### మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు



ధర్మవరం, పిబ్రవరి 6, మనం న్యూస్: ధర్మవరం ఆర్టీసీ డిపో ఆదాయ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల, వైస్ చైర్మన్లు పెనుజూరు నాగరాజు, భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆర్టిసి డిపోలో పులివె ందులకు.. రెండు బస్సులు, అనంతపురం కు ఒక టి, మొత్తం మూడు నూతన బస్సులకు చైర్మన్, వైస్ చైర్మన్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం దూర ప్రాంతాలకు కూడా బస్సుల ఏర్పాటు, రిజర్వేషన్ సౌకర్యం కూడా కలదని తెలిపారు. అదేవిధంగా విజయవాడకు, బెంగళూరుకు బస్సులు నడపాలని, ఎంతోమంది సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు ,ధర్మవరం నుండి అధికంగా ప్రయాణిస్తున్నందున, తొందరగా ఈ రెండు ఊర్లకు బస్సులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిపో మేనేజర్ కు సూచించారు. కౌన్సిలర్లు చందమూరి నారాయ ణరెడ్డి,మాసపల్లి సాయికుమార్, రాయపాటి రామకృష్ణ, గోరకాటి పురుషోత్తం రెడ్డి, జెసిబి రమణ, వైఎస్ఆర్సిపి నాయకులు కత్తె పెద్దన్న, ఎస్పీ బాషా, మాజీ కౌన్సిలర్ ఉడుముల రామచంద్ర, ఆర్టీసీ ఉద్యోగులు ప్రేమ్ కుమార్, ఓబులేసు, మధు, గోపాల్ సివిఆర్ రెడ్డి, సుమోసిన, నాగార్జున రెడ్డి, ముస్తఫా, ఎస్. బాబు, రామకృష్ణ, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఇది జీరో బడ్జెట్..

### భూ ప్రపంచంలో ఇలాంటి బడ్జెట్ ఎవరూ ప్రవేశపెట్టలేదు.. సంపూర్ణ మార్పు కోసమే పాదయాత్ర

### పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): తెలంగాణలో సంపూర్ణ మార్పు కోసం హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభించామని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్టు నగర్‌లో ఆయన మీడియాతో చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. ఉద్యమకారులు తెలంగాణ వస్తే మార్పు వస్తుందనుకున్నారని, నిరుద్యోగులు ఉద్యోగాలు వస్తాయనుకున్నారని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. జర్నలిస్టులు జీవితాల్లో మార్పు రావాలనుకుంటున్నారని, కానీ ఎన్నికైన ప్రజాప్రతినిధులు చట్ట సభల్లో మాట్లాడే పరిస్థితి లేదన్నారు. బడ్జెట్‌పై ఎప్పుడూ కేసీఆర్ అబద్ధాలే చెబుతారని రేవంత్ రెడ్డి విమర్శించారు. జీరో బడ్జెట్‌గా ఈ రోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్‌ను భావిస్తున్నామన్నారు. కేసీఆర్ వచ్చాక 30 శాతం బడ్జెట్‌లో తేడా వచ్చిందని.. భూ ప్రపంచంలో ఇంత వ్యత్యాసం ఉన్న బడ్జెట్ ఎవ్వరూ ప్రవేశపెట్టలేదన్నారు. చదివిండని మంత్రి హరీశ్ రావును ఉద్దేశించి ఆరోపించారు. భవిష్యత్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందన్నారు. సీతక్క నిస్వార్థ సేవకురాలు, ఆమె ప్రాతినిధ్యం వహించే మేడారం నుంచి యాత్ర ప్రారంభిచామన్నారు.

## గ్రామస్థాయిలో పార్టీ బలోపేతనానికి సమిష్టిగా కృషి చేయాలి

### - ఎమ్మెల్యే తిప్పేస్వామి



మడకశిర,పిబ్రవరి 6,మనంన్యూస్: మడకశిర నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి వైఎస్ఆర్సిపిని మరింత బలోపేతం చేసిమరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు అందుకు అనుగుణంగా సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు.నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి సూచించారు. సోమవారం మండల కేంద్రమైన గుడిబండలో సచివాలయ కన్వీనర్లు, 'గృహసారధులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా సీఎం జగన్మోహన్ రెడ్డికి మనమందరం అండగా నిలబడి వైసిపిని మరొక్కసారి అధికారంలోకి తీసుకొచ్చే దిశగా సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు కీలక పాత్ర పోషించాలన్నారు, గ్రామ స్థాయిలో కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తూ పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఇందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తామని ఆయన భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు గృహసారథులు, డైరెక్టర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## శ్రీ మైలారలింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిస్థాపనలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న



అమరాపురం,పిబ్రవరి 06,మనంన్యూస్: స్థానిక ఎమ్మెల్యే స్వగ్రామమైన అమరాపురం మండలం మద్దన కుంట గ్రామంలో సోమవారం జరిగిన శ్రీ మైలారలింగేశ్వర స్వామి విగ్రహప్రతిస్టాపన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జీ మద్దనకుంట ఈరన్న హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలను జరిపించారు. మహామంగళ హారతి,తీర్థ ప్రసాదం స్వీకరించారు.గ్రామంలోని కురుబ కులస్తులు ఆధ్వర్యంలో స్వామి వారి విగ్రహ ప్రతిస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఈరన్నకు శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో గౌరవయ్యలు,కురుబ కులంనకు చెందిన అన్నదమ్ములు, అక్కచెలెమ్మలు,యువకులు,జేసిబి శివలింగప్ప, నాగరాజు,ఏళుకోటి,తదితరులు గ్రామస్తులు, నాయకులు హనుమం తరాయ, బిఎల్ఆర్ బ్రిక్స్ వీరాక్యతరాయ, టిఎన్ఎస్ఎఫ్ తాలూకా ఉపాధ్యక్షుడు మధు, దొడ్డెగౌడ, అధిక సంఖ్యలో కురుబ కులబాౌదవులు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ళకు ఐదు లక్షలు మంజూరు చేయాలి

### - తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా




కూడేరు, పిబ్రవరి 6, మనం న్యూస్: జగనన్న ఇళ్లకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం నాడు కోడేరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి ఆందోళన నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కురుగుంట మనోహర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమణ, మండల కార్యదర్శి నారాయణమ్మ మాట్లాడుతూ జగనన్న ఇళ్లకు 1,80,000 ఏమాత్రం సరిపోదని తక్షణం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, జగనన్న కాలనీలో రోడ్లు నీరు కరెంటు సదుపాయాలు తక్షణం కల్పించాలని పేర్కొ న్నారు, ఆర్థిక ఇబ్బందుల వలన అనేకమంది జగనన్న ఇల్లు లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని ప్రారంభ దశలోనే ఉన్నారని వారికి తోడ్పాటు అందించే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలి తప్ప నిర్మించుకోకుంటే పట్టా రద్దు చేస్తామని చెప్పడం బాధాకరమన్నారు, జగనన్న ఇంటి నిర్మాణానికి ప్రభు త్వమే ఇసుక సిమెంట్‌ను ఉచితంగా సరఫరా చేయాలన్నారు, అదేవి ధంగా కూడేరు, కమ్మూరు మరియు మండలంలోని వివిధ గ్రామాలలో అనేక మంది సొంతిల్లు లేని వారు ఉన్నారని వారికి స్థలాల ఇంటి పట్టాల మంజూరు చేయి ంచాలని డిమాండ్ చేశారు, నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయక పోతే సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని మరియు అధికా రులను హెచ్చరించారు, సిపిఐ మండలం నాయకులు నారాయణప్ప, మలరా యుడు,ప్రసాద్,నాగమ్మ,నాగభూషణ,లక్ష్మి, నల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ అంతా డొల్ల..

### - శుష్క వాగ్దానాలు.. శూన్య హస్తాలే..

### - కేంద్రాన్ని తిట్టడం.. కేసీఆర్‌ను పొగడడం తప్ప ఏమీ లేదు

### - బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



హైదరాబాద్, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావు ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్ అంతా డొల్ల అని.. ఎలక్షన్ స్టంట్‌ను తలపిస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ విమర్శించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శుష్క వాగ్దానాలు-శూన్య హస్తాలేనంటూ ఆయన ఎద్దేవా చేశారు. 'ఆత్మస్తుతి - పరనింద' మాదిరిగా కేంద్రాన్ని తిట్టడం.. కేసీఆర్ ప్రభుత్వాన్ని పొగడటం తప్ప ఏమీ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ సహా అన్ని వర్గాలను పూర్తిగా వంచించేలా బడ్జెట్‌ను రూపొందించారని ఆయన ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో, వివిధ సందర్భాల్లో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ చివరి ఏడాదైనా నెరవేరుస్తారని ఆశించిన ప్రజలకు ఈసారి కూడా మొండి చేయి చూపేలా ఉందన్నారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులకు, ఆచరణలో ఖర్చు చేస్తున్న నిధులకు పొంతనే లేదన్నారు. ప్రతిపాదిత బడ్జెట్‌లో 50 శాతం నిధులను కూడా ఖర్చు చేయని కేసీఆర్ ప్రభుత్వ తీరును చూస్తుంటే మాటలు కోటలు దాటుతున్నయ్ చేతలు గడప దాటడం లేదనే సామెతకు అద్దం పడుతోందన్నారు.రూ.లక్షలోపు రైతులకు రుణమాఫీ చేయాలంటే రూ.19,700 కోట్లు నిధులు కావాలి. కానీ ఈ బడ్జెట్ లో రూ.6,285 కోట్లు మాత్రమే కేటాయించారని బండి సంజయ్ పేర్కొన్నారు. 'దళిత బంధు' పథకం పేరుతో ప్రజలను మరోసారి దగా చేశారన్నారు. గతేడాది దళిత బంధు పథకం కింద కూడా రూ.17,700 కోట్లు కేటాయించినా పెద్దగా ఖర్చు చేయలేదు. రాష్ట్రంలోని దళితులందరికీ ఈ పథకాన్ని వర్తింపజేయాలంటే మరో శతాబ్దం సమయం కూడా సరిపోదన్నారు. యావత్ దళిత సమాజాన్ని మోసం చేసే బడ్జెట్ ఇది అంటూ మండిపడ్డారు. గిరిజన శాఖకు కేటాయించిన నిధులు గిరిజన బంధు అమలుకు ఏ మాత్రం చాలని పరిస్థితి. ఇది ముమ్మాటికీ గిరిజనులను మోసం చేయడమేనన్నారు. రాష్ట్రంలో 52 శాతానికిపైగా ఉన్న బీసీలకు బడ్జెట్‌లో 2 శాతం నిధులే కేటాయించడం బాధాకరమన్నారు. బడ్జెట్లో కేటాయింపులను పరిశీలిస్తే.. ఈసారి కూడా బీసీ విద్యార్థులకు పురుగుల అన్నమే దిక్కు కాబోతున్నట్లు అర్థమవుతోందన్నారు.విద్య, వైద్య రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేసేలా బడ్జెట్ కేటాయింపులున్నాయని బండి సంజయ్ అన్నారు. తెలంగాణలోని ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబం తమ సంపాదనలో విద్య, వైద్యానికి 50 శాతానికిపైగా ఖర్చు చేస్తున్నారు. మొత్తం బడ్జెట్లో విద్యకు 7 శాతం, వైద్యానికి 4 శాతంలోపు మాత్రమే నిధులు కేటాయించడాన్ని చూస్తుంటే పేద, మధ్య తరగతి ప్రజలపై మరింత భారం మోపేలా బడ్జెట్ కేటాయింపులు ఉండటం దారుణమన్నారు. సాగునీటి పారుదల శాఖకు కేటాయించిన నిధులు అప్పులకు వడ్డీలకు కట్టడానికి, సిబ్బంది జీతభత్యాలకే సరిపోయేలా ఉందన్నారు. విద్యుత్ శాఖకు ఈ బడ్జెట్లో కేటాయించిన రూ. 12 వేల కోట్లు ప్రభుత్వ శాఖల కరెంట్ బిల్లుల బకాయిలు కట్టడానిక కూడా సరిపోవన్నారు. కరెంట్ బకాయిలే రూ.20 వేల కోట్లకు పైగా ఉన్నాయన్నారు. మొత్తంగా డిస్కంలు రూ.60 వేల కోట్ల నష్టాల్లో ఉన్నాయన్నారు. డిస్కంలను మరింత సంక్షోభంలో నెట్టేలా కేటాయింపులున్నాయని ఆయన మండిపడ్డారు.రాష్ట్రంలో ఇండ్లు లేని వారి సంఖ్య లక్షల్లో ఉంటే బడ్జెట్లో డబుల్ బెడ్రూం ఇళ్లకు కేటాయించిన రూ.12 వేల కోట్లు ఏమూలకు సరిపోవన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఒక్కో ఇంటి నిర్మాణానికి చెల్లిస్తున్న రూ.2.63 లక్షల సొమ్మును తన ఖాతాలో వేసుకోవడానికి బడ్జెట్‌లో నిధులను చూపినట్లు అర్థమవుతోందని ఆయన ఆరోపించారు. తెలంగాణకు కేంద్రం అన్యాయం చేస్తోందని, నిధులివ్వడం లేదని పదేపదే విమర్శిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం కేంద్రం నిధులతో నిర్మించిన రైతు వేదికలు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డులు, వీధి దీపాల ఏర్పాట్లన్నీ తామే చేస్తున్నట్లుగా బీఆర్ఎస్ చెప్పుకోవడం నీచ రాజకీయాలకు అద్దం పడుతోందన్నారు. రాష్ట్రంలో సాగునీటి ఆయకట్టు భారీగా పెరిగిందని పచ్చి అబద్ధాలు వల్లించారని.. కేసీఆర్ సర్కారుకు దమ్ముంటే ఏ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఎన్ని ఎకరాల సాగు పెరిగిందో వివరించాలన్నారు. తెలంగాణలో ఇకపై కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ అనే పదమే ఉండదని, అందరినీ పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చి 9 ఏళ్లుగా రెగ్యులరైజ్ చేయకపోగా.. ఉన్న ఉద్యోగాలను ఊడపీకిన కేసీఆర్ బడ్జెట్‌లో మళ్లీ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేస్తామనడం పెద్ద జోక్ అంటూ ఎద్దేవా చేశారు.కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ఇంతకు ముందు నుంచే గ్రామ పంచాయతీల్లో నేరుగా నిధులను జమ చేస్తుంటే ఆ నిధులను సర్పంచ్‌లకు తెలియకుండా డిజిటల్ సంతకాల పేరుతో తస్కరిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం పంచాయతీలకు నిధులు జమ చేస్తామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. పరిపాలనా వ్యవస్థ అత్యంత పారదర్శకంగా ఉండాలన్నదే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యమని బడ్జెట్లో పేర్కొనడం మిలీనియం ఆఫ్ ది జోక్ అని బండి సంజయ్ పేర్కొన్నారు. 9 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో దాదాపు 50 వేల జీవోలను బయటపెట్టకుండా దాచేసిన దొంగ, సెక్రటేరియేట్‌ను కూల్చేసి పాలనా వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన దుర్మార్గుడు, దేశంలోనే నెంబర్ వన్ అవినీతి పరుడు.. అవినీతిరహిత, పారదర్శకత పాలన గురించి చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించడమేనని ఆయన ధ్వజమెత్తారు.రాష్ట్ర ఆదాయానికి, కేటాయింపులకు, ఖర్చులకు ఏ మాత్రం పొంతన లేని బడ్జెట్ అంటూ బండి సంజయ్ విరుచుకుపడ్డారు. ఉద్యోగులకు ప్రతినెలా ఏరోజు జీతాలిస్తారో చెప్పలేని ప్రభుత్వం బడ్జెట్ పేరుతో చేస్తున్న అంకెల గారడీని చూసి జనం నవ్వుకుంటున్నారన్నారు. రూ. 2,90,396 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఆదాయం మాత్రం రూ.1.31 లక్షల కోట్లుగానే చూపింది. మిగిలిన రూ.1.60 లక్షల కోట్లు ఎక్కడి నుండి సమకూరుస్తారో చెప్పకపోవడం సిగ్గు చేటన్నారు. కేంద్రం గ్రాంట్లు, పన్నుల వాటా రూపేణా ఈ బడ్జెట్‌లో రూ.62 వేల కోట్లకు పైగా చెల్లిస్తోందన్నారు. ఇవిపోగా మిగిలిన ఆదాయాన్ని కేసీఆర్ ప్రభుత్వం మద్యం, భూముల అమ్మకంతో పాటు అప్పుల ద్వారా, ప్రజలపై భారం మోపడం ద్వారా మాత్రమే సమకూర్చుకునేందుకు కుట్ర చేస్తోందన్నారు. కేసీఆర్ సర్కార్ డొల్ల బడ్జెట్‌ను బీజేపీ పక్షాన ప్రజల్లో ఎండగడతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వెల్లడించారు.

# పాక్‌తో ఆడితే ఓడిపోతామని భారత్‌కు భయం

## పాక్ మాజీ కెప్టెన్ జావేద్ మియాందాద్



ఇస్లామాబాద్: ఆసియా కప్ నేపథ్యంలో బీసీసీఐ, పీసీబీ మధ్య వార్ నడుస్తోంది. ఈ టోర్నీ పాక్‌లో నిర్వహించాల్సి ఉండగా.. తమ క్రికెటర్లు అక్కడికి వెళ్లేది లేదని బీసీసీఐ తేల్చిచెప్పింది. ఈ టోర్నీని తటస్థ వేదికపై నిర్వహించాలని పట్టుబడుతోంది. దీనికి పాక్ కౌంటర్ ఇస్తూ.. ఆసియా కప్ కోసం టీమిండియా పాక్‌కు రాకపోతే.. భారత్‌లో జరిగే ప్రపంచకప్‌ను తాము బహిష్కరిస్తామని చెబుతోంది. బోర్డుల తీరు ఇలా ఉంటే.. మాజీ ప్లేయర్లు కూడా ఈ నిర్ణయంపై కామెంట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పాకిస్తాన్ మాజీ కెప్టెన్ జావేద్ మియాందాద్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పాక్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడాలంటే భారత్‌కు భయమని ఎద్దేవా చేశాడు. పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడేందుకు భారత్ ఎందుకు భయపడుతోంది? ఒకవేళ పాక్ చేతిలో ఓడిపోతే భారత్ ప్రజలు వారిని ఉపేక్షించరు. ఆ విషయం వాళ్లకి తెలుసు. అందుకే ఇలా చేస్తున్నారు. ఆసియా కప్ కోసం పాక్ గడ్డపైకి రాకపోతే.. భారత్ జట్టుని ఎక్కడికైనా వెళ్లమనండి. పాకిస్తాన్ క్రికెట్ మనుగడకి భారత్ సాయం అవసరం లేదు. నేను ఈ విషయంలో ఇంతకముందే నా వైఖరి వెల్లడించాను. పాక్‌కు భారత్ రాకుంటే వాళ్లు నరకం పోతారు. మాకేం నష్టం లేదు. వాస్తవానికి ఇది ఐసీసీ పని. ఐసీసీ తన సభ్య దేశాలను నియంత్రించకుంటే ఇక అది ఉండి ఎందుకు..? అందరికీ ఒకే రూల్స్ ఉండాలి కదా. ఇండియా ఒక్కటే క్రికెట్‌ను నడపడం లేదు. అది వాళ్ల దేశంలో పవర్ హౌజ్ (శక్తివంతమైన వ్యవస్థ) కావొచ్చు. ప్రపంచానికి కాదు. పాకిస్తాన్‌కు వచ్చి ఆడండి.. ఎందుకు రారు మీరు..? అని మియాందాద్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. మరి ఈ విషయంలో బీసీసీఐ ఎలా స్పందిస్తుందో చూడాలి.వాస్తవానికి కొన్నేళ్లుగా భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడం లేదు. కేవలం ఐసీసీ, ఆసియా కప్ టోర్నీల్లో మాత్రమే ఈ దాయాది దేశాలు తలపడుతున్నాయి. ఒకవేళ భారత్ జట్టు పాక్ గడ్డపై అడుగు పెడితే? అప్పుడు ద్వైపాక్షిక సిరీస్‌లకు కూడా డోర్స్ ఓపెన్ అవుతాయి. అదే జరిగితే ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో ఉన్న పాకిస్తాన్ క్రికెట్ బోర్డుకి గొప్ప ఊరట లభిస్తుంది. కానీ బీసీసీఐ రివర్స్‌లో స్పందిస్తుండటంతో తొలుత రిక్వెస్ట్ చేసిన పాక్ మాజీ క్రికెటర్లు ఆ తర్వాత హెచ్చరికలకు దిగి.. ఇప్పుడు రెచ్చగొట్టే ధోరణిని అవలంబిస్తున్నారు.

## స్పిన్ పిచ్‌లతో భారత్‌కూ సమస్యే..



న్యూఢిల్లీ, బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కోసం భారత్-ఆస్ట్రేలియా ఆటగాళ్లతో పాటు అభిమానులూ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. రెండు టాప్ టీమ్స్ మధ్య రసవత్తర పోరును చూసేందురు రెడీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ పర్యటన ప్రారంభానికి ముందే ఎంతో హైప్ వచ్చింది. ఇప్పటికే ఆస్ట్రేలియా జట్టు రకరకాల ప్రయోగాలు మొదలు పెట్టింది. భారత్‌లో స్పిన్‌ను ఎదుర్కొనేందుకు సిడ్నీలోనే స్పిన్ పిచ్ తయారుచేసుకొని ప్రాక్టీస్ చేసింది కూడా. ఈ సిరీస్‌లో భారత్ స్పిన్ పిచ్‌లను ఏర్పాటు చేస్తుందని వార్తలు కూడా వస్తున్నాయి. అయితే ఇలా చేయడం వల్ల భారత్‌కు నష్టమే ఎక్కువ జరిగే అవకాశం ఉంది. ఎందుకంటే? ఇటీవల జరిగిన వన్డే, టీ20 సిరీస్‌లలో భారత్ ఆధిపత్యం చెలాయించినా.. టెస్టుల్లో ఆ పరిస్థితి ఉండటం కష్టమే. గతేడాది చివర్లో జరిగిన బంగ్లాదేశ్ టెస్టులే దీనికి నిదర్శనం. భారత బ్యాటర్లలో రిషభ్ పంత్, శ్రేయాస్ అయ్యర్ మినహా మిగతా బ్యాటర్లు అంతగా ఆకట్టుకోలేదు. శుభ్మన్ గిల్, ఛతేశ్వర్ పుజారా ఒక ఇన్నింగ్స్‌లో రాణించినా.. మిగతా ఇన్నింగ్సుల్లో విఫలమయ్యారు.

**స్పిన్ పిచ్‌లతో అందుకే సమస్య!**

ప్రస్తుతం స్పిన్‌ను ఎదుర్కొనేందుకు మన బ్యాటర్లూ కాస్త ఇబ్బందులు పడుతున్నారు. స్పిన్‌లో విరాట్ కోహ్లీ (265) కన్నా రవిచంద్రన్ అశ్విన్ (270) ఎక్కువ పరుగులు చేశాడంటేనే టీమిండియా బ్యాటర్లు ఏమాత్రం ఫామ్‌లో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. 2022లో భారత్ మొత్తం ఏడు టెస్టులు ఆడింది. వీటిలో మూడింట ఓటమిపాలైంది. వీటిలో రెండు విజయాలు బంగ్లాపై సాధించినవే. కానీ వీటిలో భారత్ ఆధిపత్యం చెలాయించలేదు. అతి కష్టం మీద గెలిచింది. ముఖ్యంగా స్పిన్‌ను ఎదుర్కోవడంలో భారత బ్యాటర్లు తెగ ఇబ్బంది పడ్డారు. అలాంటిది ఇప్పుడు స్పిన్ పిచ్ తయారు చేస్తే.. ఆసీస్ ఆఫ్ స్పిన్నర్ నాథన్ లియోన్.. భారత్‌ను తెగ ఇబ్బందిపెట్టేందుకు రెడీగా ఉన్నాడు. భారత్‌పై లియోన్ రికార్డు చూస్తేనే.. స్పిన్ ట్రాక్‌పై అతను ఎంతలా సమస్యలు సృష్టిస్తాడో అర్థం చేసుకోవచ్చు. అతను భారత్‌పై మొత్తం 22 టెస్టులు ఆడి 94 వికెట్లు తీసుకున్నాడు. వీటిలో ఏడుసార్లు ఐదు వికెట్లు తీసుకున్న సందర్భాలు ఉన్నాయి. అలాగే భారత గడ్డపై ఆడిన ఏడు మ్యాచుల్లో 34 వికెట్లు తీసుకున్న అతను మూడుసార్లు ఐదు వికెట్ల ఘనత సాధించాడు.ఇండియాలో జరిగిన టెస్టు సిరీసుల్లో భారత జట్టుకు అద్భుతమైన రికార్డు ఉంది. 2012 నుంచి స్వదేశంలో జరిగిన మ్యాచ్‌లలో కేవలం నాలుగింటిలోనే భారత్ ఓడింది. అయితే ఈ ఓటములను జాగ్రత్తగా గమనిస్తే ప్రత్యర్థి స్పిన్ బౌలింగ్ బలంగా ఉండటం కనిపిస్తుంది. దీని వల్లనే భారత్ ఈ మ్యాచులు ఓడిందనడంలో ఎలాంటి సందేహం లేదు. 2012 నవంబరులో ఇంగ్లాండ్ చేతిలో భారత్ ఓడింది. ఆ మ్యాచ్‌లో ఎడం చేతి వాటం స్పిన్నర్ పనేసర్ ఏకంగా 11 వికెట్లు తీసుకోగా.. స్వాన్ 8 వికెట్లతో రాణించాడు. అదే సిరీస్‌లో కోల్‌కతాలో జరిగిన మ్యాచులో పనేసర్ నాలుగు వికెట్లు తీసుకోవడంతో.. తొలి ఇన్నింగ్స్‌లోనే భారత్ ఆత్మరక్షణలో పడింది. ఇక 2017లో ఆస్ట్రేలియాతో రాంచీలో జరిగిన మ్యాచ్‌లో స్టీవ్ ఓకీఫీ ఏకంగా 12 వికెట్లతో రాణించడంతో భారత్ ఓటమిపాలైంది. చివరగా భారత్ స్వదేశంలో ఓడింది 2021లో. చెన్నై వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆఫ్ స్పిన్నర్ డామ్ బెస్.. తొలి ఇన్నింగ్స్‌లోనే నాలుగు వికెట్లు తీసుకోగా.. మరో స్పిన్నర్ జాక్ లీచ్ రెండో ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లతో రాణించాడు. ఈ లెక్కన స్పిన్ పిచ్‌లు తయారు చేస్తే అవి భారత్‌కు సమస్యగా మారే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## శ్రేయస్ గాయంతో భారత్ జట్టుకు సమస్యలు మొదలు


న్యూఢిల్లీ: ఆసీస్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందు శ్రేయస్ అయ్యర్ గాయపడటంతో భారత్‌కు సమస్యలు మొదలయ్యాయని టీమ్ ఇండియా మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. ఈ నెల 9వ తేదీ నుంచి నాగ్‌పూర్‌లో భారత్ సేన ఆస్ట్రేలియాతో తొలి టెస్ట్ ఆడనుంది. ఈ నేపథ్యంలో ఆకాశ్ మాట్లాడుతూ ''శ్రేయస్ అయ్యర్ గాయం మరో సమస్యను సృష్టించింది. అతడి స్థానంలో ఎవరిని ఆడించాలన్నది భారత్‌కు ఓ సవాల్. 5వ స్థానంలో సరిపోయే ఆటగాడు ఎవరైనా రిజర్వులో ఉన్నారా అంటే.. అది సూర్యకుమార్ యాదవ్. శుభ్మన్ గిల్, రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్ ఓపెనర్లు. వీరిలో రోహిత్‌తో పాటు ఇన్నింగ్స్ ప్రారంభించేది ఎవరు..? గతంలో జట్టు ఎంపికను గమనిస్తే.. ద్విశతకం చేసిన ఇషాన్ కిషన్‌ను వారు రిజర్వులో కూర్చోబెట్టారు. ఈ లెక్కన శుభమన్ గిల్ బాగా ఆడుతున్నా.. కేఎల్ రాహుల్ ఓపెనర్‌గా వెళ్లే అవకాశాలున్నాయి'' అని చోప్రా వివరించాడు.''శుభ్మన్ కేసు బలమైంది. ఎందుకంటే అతడు బంగ్లాదేశ్ సిరీస్ నుంచి పరుగులు చేస్తున్నాడు. ఇంకా చెప్పాలంటే 2023లో అతడిలా పరుగుల వరద పారించినవారు లేరు. ఆస్ట్రేలియాతో తొలి మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్‌కు టెస్ట్ క్యాప్ ఇవ్వొచ్చని నేను వ్యక్తిగతంగా నమ్ముతున్నాను'' అని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు.



వెన్నెముక గాయం కారణంగా శ్రేయస్ న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ నుంచి వైదొలిగాడు. అతడు ఇప్పటికీ పూర్తి స్థాయి ఫిట్‌నెస్ సాధించలేదు. దీంతో ఆస్ట్రేలియాతో తొలి టెస్టుకు శ్రేయస్ అందుబాటులో లేడు.

## సానియా మీర్జా నాకు స్ఫూర్తి..

### ఆనంద్ మహీంద్రా మోటివేషనల్ పోస్ట్




న్యూఢిల్లీ: సామాజిక మాధ్యమాల్లో ఎంతో చురుగ్గా ఉండే ప్రముఖ పారిశ్రామికవేత్త, మహీంద్రా సంస్థల అధినేత ఆనంద్ మహీంద్రా. వారాన్ని ఉత్సాహంగా మొదలుపెట్టేందుకు ప్రతి సోమవారం స్ఫూర్తిదాయక సందేశాలను పంచుకుంటారు. ఈ రోజు కూడా ఆయన ఓ మండే మోటివేషన్ షేర్ చేశారు. మరి ఈరోజు ఆయన ప్రేరణ పొందింది ఎవరి నుంచో తెలుసా? మన టెన్నిస్ స్టార్ సానియా మీర్జా నుంచే. సానియా కెరీర్ తనలో కొత్త స్ఫూర్తిని రగిలించిందని మహీంద్రా నేడు ట్వీట్ చేశారు. టెన్నిస్ కెరీర్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించిన సానియా మీర్జా గత నెల తన చివరి గ్రాండ్‌స్లామ్ ఆడింది. ఆస్ట్రేలియా ఓపెన్ టోర్నీలో మిక్స్‌డ్ డబుల్స్‌లో ఫైనల్ వరకు వెళ్లి ఓటమితో గ్రాండ్ స్లామ్ కెరీర్‌ను ముగించింది. ఆ మ్యాచ్‌కు ముందు సానియా మాట్లాడుతూ.. ''పోటీతత్వం అనేది నా రక్తంలోనే ఉంది. నేను ఎప్పుడు కోర్టులో అడుగుపెట్టినా గెలవాలనే ఆడుతా. అది నా చివరి గ్రాండ్ స్లామ్ అయినా లేదా చివరి సీజన్ అయినా సరే..!'' అని తెలిపింది. ఈ సందేశాన్ని ఆనంద్ మహీంద్రా సోమవారం తన ట్విటర్ ఖాతాలో షేర్ చేస్తూ.. ''ఆమె (సానియా) తన కెరీర్‌ను ఎలా ప్రారంభించిందో అలాగే ముగించింది. విజయం సాధించాలనే పట్టుదల ఆమెలో ఏ మాత్రం తగ్గలేదు. నా కెరీర్‌లో ఈ దశలోనూ రాణించాలనే కోరికను నాలో సజీవంగా ఉంచుకునేలా ఆమె జీవితం గుర్తుచేసింది. ఆమే నా మండే మోటివేషన్'' అని మహీంద్రా రాసుకొచ్చారు. 36 ఏళ్ల సానియా మీర్జా ఇటీవల రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. తన కెరీర్‌లో సానియా మొత్తం 43 డబుల్స్ టైటిళ్లు సాధించింది. ఇందులో ఆరు గ్రాండ్ స్లామ్ ట్రోఫీలున్నాయి. మహిళల డబుల్స్ కేటగిరీలో 91 వారాల పాటు నంబర్ 1 క్రీడాకారిణిగా నిలిచింది. త్వరలో జరగబోయే దుబాయి ఓపెన్‌లో సానియా తన కెరీర్‌లో చివరి టోర్నీ ఆడనుంది.

## టెస్ట్ ట్రోఫీ గెలిచేది ఆసీస్ జట్టే

### శ్రీలంక మాజీ బ్యాటర్ మహేల జయవర్దనే



న్యూఢిల్లీ: భారత్, ఆస్ట్రేలియా మధ్య ఫిబ్రవరి 9 నుంచి ప్రారంభం కానున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో ఏ జట్టు విజయం సాధిస్తుందనే దానిపై శ్రీలంక మాజీ బ్యాటర్ మహేల జయవర్దనే తన అంచనాను వెల్లడించాడు. రెండు పటిష్టమైన జట్లే అని పేర్కొంటూ సిరీస్‌ను ఆస్ట్రేలియా కైవసం చేసుకుంటుందని జోస్యం చెప్పాడు. 'ఆసీస్-భారత్ మధ్య బోర్డర్- గావస్కర్ ట్రోఫీ ఎప్పటికీ చారిత్రాత్మకంగానే ఉంటుంది. భారత పరిస్థితులను ఆస్ట్రేలియా బ్యాటర్లు ఎలా ఎదుర్కొంటారనేది ఆసక్తికరంగా మారింది. ఆసీస్‌కు మంచి బౌలింగ్ యూనిట్ ఉంది. ఆస్ట్రేలియా బౌలర్లను భారత బ్యాటర్లు ఎలా ఎదుర్కొంటారో వేచి చూడాలి. అయితే, తొలి టెస్టులో ఎవరు విజయం సాధిస్తారో వారికి ఒక మంచి ప్రారంభం దొరికినట్లవుతుంది. కానీ, ఎవరు విజేతగా నిలుస్తారనేది మాత్రం అంచనా వేయడం కష్టం. ఈ సిరీస్‌లో భారత్‌పై ఆస్ట్రేలియా అన్ని విధాలుగా పైచేయి సాధిస్తుందని భావిస్తున్నా. 2-1 తేడాతో సిరీస్‌ను ఆసీస్ కైవసం చేసుకుంటుంది. కానీ, ఆస్ట్రేలియాకు భారత్ గట్టి పోటీని ఇస్తుంది' అని జయవర్దనే పేర్కొన్నాడు. తొలిసారి 1996-97లో జరిగిన బోర్డర్ - గావస్కర్ ట్రోఫీని టీమ్‌ఇండియా కైవసం చేసుకొంది. అలాగే 2016-17, 2018-2019, 2020-2021 సీజన్లలోనూ భారత జట్టే ట్రోఫీని గెలుచుకొంది. ఈసారి ట్రోఫీని కూడా సొంతం చేసుకొంటే.. నాలుగు టెస్టుల సిరీస్‌ను వరుసగా నాలుగో సారి కూడా సొంతం చేసుకొన్న జట్టుగా భారత్ అవతరిస్తుంది.

## మరోసారి కోహ్లీ స్వర్ణ యుగం ఖాయం

### పాక్ మాజీ కెప్టెన్ సల్మాన్ భట్



న్యూఢిల్లీ: భారత బ్యాటర్ కింగ్ కోహ్లీ కెరీర్‌లో మరోసారి స్వర్ణయుగం రానుందని పాక్ మాజీ కెప్టెన్ సల్మాన్ భట్ అభిప్రాయపడ్డాడు. శ్రీలంక స్టార్ ఆటగాడు సంగక్కర కెరీర్ లాగే విరాట్ భవిష్యత్తు కూడా ఉండనుందని జోస్యం చెప్పాడు. భట్ తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతూ ''భవిష్యత్తులో విరాట్ అత్యుత్తమ ఆట మరోసారి కనువిందు చేయనుంది. విరాట్ ఇప్పటికే స్వేచ్ఛగా ఆడుతున్నాడు. ఇంకా అతడి స్థాయి ఆటను అందుకోలేదు. అతడి కెరీర్‌లోని స్వర్ణయుగంలో అన్‌స్టాపబుల్ మాదిరిగా ఆడాడు. మీరు కుమార సంగక్కర కెరీర్‌ను చూడండి. అతడు కెరీర్ చివరి రోజుల్లో అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించాడు. కానీ, కుర్రాడిగా ఉన్నప్పుడు అంత గొప్పగా ఆడలేకపోయాడు. చాలా ఆటగాళ్ల కెరీర్‌లో ఇది చోటు చేసుకొంది'' అని విశ్లేషించాడు.''ఆధునిక క్రికెట్‌లో మ్యాచ్‌ల సంఖ్య భారీగా పెరిగిపోయింది. మోతాదుకు మించిన మ్యాచ్‌లు ఆటగాడిపై ప్రభావం చూపిస్తాయి. తెలివైన ఆటగాళ్లు వారికి సరిపడా ఫార్మాట్‌ను ఎంచుకొని దానిపైనే దృష్టి కేంద్రీకరిస్తారు. ఒక్కసారి ఆ పనిచేస్తే.. అతడి ఆట అదే స్థాయిలో కొనసాగుతుంది. భవిష్యత్తుపై నిర్ణయం తీసుకోవాల్సింది కోహ్లీనే. అతడి కెరీర్‌లో మరోసారి స్వర్ణయుగం వస్తుందనుకొంటున్నా'' అని సల్మాన్ భట్ సూచించాడు.గతేడాది ఆసియాకప్ ముందు వరకు శతకం కోసం కోహ్లీ సుదీర్ఘ సమయం నిరీక్షించాల్సి వచ్చింది. ఆసియాకప్‌లో అఫ్గానిస్థాన్‌పై 122 పరుగులు చేసిన తర్వాత అతడి ఆటతీరు ఒక్కసారిగా మారిపోయింది. మునుపటి లయను అందిపుచ్చుకొని పరుగుల వరదను పారించాడు. మూడు వన్డే శతకాలు నమోదు చేశాడు.

## పవర్ ఫుల్‌గా రావణాసుర అంథెం




మాస్ మహారాజా రవితేజ హీరోగా తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ రావణాసుర. డైరెక్టర్ సుధీర్ వర్మ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అను ఇమ్మాన్యుయేల్, మేఘా ఆకాష్, పూజిత పొన్నాడ, దక్షా నగర్కర్ మరియు ఫరియా అబ్దుల్లా కథానాయికలుగా నటిస్తున్నారు. ఈరోజు సాయంత్రం రావణ గీతాన్ని విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇది కొద్ది నిమిషాల క్రితం విడుదలైంది. హర్షవర్ధ రామేశ్వర్ కంపోజ్ చేసిన ఈ ట్రాక్ని హారిక నారాయణ్, హర్షవర్ధన్, నోవ్లిక్ మరియు శాంతి పీపుల్ పాడారు. పాట చాలా ఎనర్జిటిక్ గా, పవర్ ఫుల్ గా ఉంది. హైదరాబాద్లోని ప్రిజంలో నిన్న రాత్రి గాయకులు ఈ పాటను ప్రదర్శించారు. అభిషేక్ పిక్చర్స్ మరియు ఆర్‌టి టీమ్వర్క్స్ నిర్మించిన రావణాసుర చిత్రం లో రావు రమేష్, మురళీ శర్మ, సంపత్ రాజ్, నితిన్ మెహతా మరియు ఇతరులు ప్రముఖ పాత్రల్లో నటించారు. ఈ పాన్ ఇండియా మూవీ ఏప్రిల్ 7, 2023న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్కి సిద్ధంగా ఉంది.

## సూర్య 42పై సాలిడ్ అప్డేట్.!




స్టార్ హీరో సూర్య నటిస్తున్న లేటెస్ట్ భారీ పాన్ ఇండియా సినిమా కోసం తెలిసిందే. దర్శకుడు శివ తో సూర్య తన కెరీర్ లో చేస్తున్న 42వ సినిమా ఇది కాగా దీనిపై భారీ హైప్ నెలకొంది. మరి సినిమా అనౌన్స్మెంట్ చేసినప్పుడే ఇంట్రెస్టింగ్ మోషన్ పోస్టర్ టీజర్ రిలీజ్ చేయడంతో ఓ రేంజ్ లో ఆసక్తి రేపిన ఈ చిత్రం ఇప్పుడు శరవేగంగా షూటింగ్ గావిస్తుంది. మరి ఇప్పుడు సినిమా షూట్ పై అయితే ఇంట్రెస్టింగ్ అప్డేట్ తెలుస్తుంది. ప్రస్తుతం మేకర్స్ ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ ని సూర్య పై తెరకెక్కిస్తున్నారట. అలాగే నెక్స్ట్ కూడా యాక్షన్ సీక్వెన్స్ నే ప్లాన్ చేస్తుండగా దీనికి భారీ విమానం సెట్ వర్క్ కూడా ఆల్రెడీ ప్రోగ్రెస్ లో ఉన్నట్టు తెలుస్తుంది. అలాగే సినిమాలో యాక్షన్ పార్ట్ మాత్రం నెక్స్ట్ లెవెల్లో ఉంటాయని తెలుస్తుంది. దీనితో ఈ సినిమా నుంచి సాలిడ్ యాక్షన్ ట్రీట్ ఫ్యాన్స్ కి గ్యారెంటీ అని చెప్పాలి. ఇక ఈ భారీ సినిమాకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా గ్రీన్ స్టూడియోస్ వారు నిర్మాణం వహిస్తున్నారు.


**మనం సినిమా**

## ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి టీజర్‌కి డేట్ ఫిక్స్!




టాలీవుడ్ యంగ్ హీరో నాగ శౌర్య, నటి మాళవిక నాయర్ ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి కోసం మరోసారి జతకట్టారు. టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీనివాస్ అవసరాల దర్శకత్వం వహించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. తాజా సమాచారం ఏమిటంటే, ఈ చిత్రం యొక్క టీజర్ను ఫిబ్రవరి 9, 2023న విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. అదే విషయాన్ని ప్రకటించడానికి ఒక చిన్న విడియో ను విడుదల చేయడం జరిగింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్తో కలిసి ఈ ప్రేమకథను నిర్మిస్తోంది. దీనికి కళ్యాణి మాలిక్ సంగీతం అందిస్తున్నారు. నటీనటులు, సాంకేతిక నిపుణులు మరియు విడుదల తేదీ గురించి మరిన్ని వివరాలు రానున్న రోజుల్లో వెల్లడి కానున్నాయి.

## సెన్సార్ కంప్లీట్ చేసుకున్న అమిగోస్!




నందమూరి వారి టాలెంటెడ్ హీరో కళ్యాణ్ రామ్ హీరోగా ఆషిక రంగనాథ్ హీరో యిన్ గా దర్శకుడు రాజేంద్ర రెడ్డి తెరకెక్కించిన ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ చిత్రం అమిగోస్. ఈ వారం థియేటర్స్ లో రిలీజ్ కి రానున్న ఈ చిత్రంపై సాలిడ్ బజ్ నెలకొంది. మరి నిన్ననే చిత్ర యూనిట్ గ్రాండ్ గా ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా యంగ్ టైగర్ ఎన్టీఆర్ మాసివ్ ప్రెజెన్స్ తో ముగిసింది. అయితే ఈ చిత్రం ఇప్పుడు సెన్సార్ కూడా కంప్లీట్ చేసుకున్నట్టు తెలుస్తుంది. మరి ఈ చిత్రానికి అయితే సెన్సార్ యూనిట్ యూ/ఏ సర్టిఫికెట్ ని ఇచ్చినట్టుగా తెలుస్తుంది. దీనితో ఈ సినిమా అన్ని పనులు కంప్లీట్ చేసేసుకుందని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి అయితే జిబ్రాన్ సంగీతం అందించగా కళ్యాణ్ రామ్ ఈ సినిమా మూడు ట్రిపుల్ రోల్స్ ని చేసాడు అలాగే మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహించిన ఈ చిత్రం ఫిబ్రవరి 10న గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు.

# వేద కోసం బాలయ్య!




కన్నడ స్టార్ హీరో శివ రాజ్‌కుమార్ 125వ చిత్రం వేద తెలుగులో అదే పేరుతో ఫిబ్రవరి 9, 2023న గ్రాండ్ విడుదలకు సిద్ధమవుతోంది. హర్ష రచన మరియు దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ఘనవి లక్ష్మణ్ కథానాయిక. రేపు హైదరాబాద్లోని దస్పల్లాలో సాయంత్రం 6 గంటల నుంచి జరగనున్న వేద తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్కు టాలీవుడ్ స్టార్ హీరో నందమూరి బాలకృష్ణ హాజరవుతారని తాజా సమాచారం. ఇదే విషయాన్ని మేకర్స్ సోషల్ మీడి యాలో సరికొత్త పోస్టర్ ద్వారా అధికారికంగా ప్రకటించారు. గీతా పిక్చర్స్ మరియు జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో ఉమాశ్రీ, అదితి సాగర్, శ్వేత చెంగప్ప మరియు ఇతరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి అర్జున్ జన్య సంగీతం అందించారు.

## వినరో భాగ్యము విష్ణు కథ ట్రైలర్‌ను లాంచ్ చేయనున్న మెగా హీరో!

యంగ్ అండ్ ప్రామిసింగ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం రాబోయే సినిమా వినరో భాగ్యము విష్ణు కథ ఫిబ్రవరి 17, 2023న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్కి సిద్ధమవుతోంది. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కశ్మీరా పరదేశి కథానాయికగా నటించింది. నేడు థియేట్రికల్ ట్రైలర్ను విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ఇప్పటికే ధృవీకరించారు. తాజా వార్త ఏమిటంటే, మెగా హీరో సాయి ధరమ్ తేజ్ థియేట్రికల్ ట్రైలర్ను ఆన్లైన్లో సాయంత్రం 05:04 గంటలకు విడుదల చేయను న్నారు. వినరో భాగ్యము విష్ణు కథ చిత్ర యూనిట్ ఇదే విషయాన్ని ప్రకటించడానికి ప్రత్యేక వీడియో ను విడుదల చేసింది. మురళీ శర్మ, ప్రవీణ్, ఆమని, శుభలేఖ సుధాకర్ తదితరులు ఈ చిత్రంలో ముఖ్య పాత్రలు పోషించారు. ఎఅ2 పిక్చర్స్ బ్యానర్స్ రూపొందిన ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ్ సంగీతం అందించారు.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidu pet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.